దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666



# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..

## విశాఖ యోగా డేలో ప్రధాని మోదీ



- ప్రపంచం సంఘర్షణలతో ఉన్నప్పుడు యోగా శాంతి మార్గం చూపుతుందన్న ప్రధాని
- విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మోదీ
- అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని ఆకాంక్ష
- ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు
- యోగా కేవలం వ్యాయామం కాదు, జీవన విధానమని ఉద్బోధ





**విశాఖపట్నం,జూన్ 21 (వార్తాప్రభ) :** ప్రపంచం నేడు అనేక సంఘర్షణలు, అశాంతి, అస్థిరతతో సతమతమవుతున్న తరుణంలో యోగా శాంతి మార్గాన్ని నిర్దేశిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విశాఖపట్నంలో ఈ ఉదయం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ జాతీయ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ యోగా దినోత్సవం 'మానవాళి కోసం యోగా 2.0' కు నాంది పలకాలని, దీని ద్వారా అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని అంతర్జాతీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. విశాఖలోని ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందికిపైగా ప్రజలతో కలిసి ప్రధాని మోదీ కామన్ యోగా ప్రొటోకాల్ (సీవైపీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందం, శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఘర్షణల నుంచి సహకారానికి, ఉద్రిక్తతల నుంచి పరిష్కారానికి ప్రపంచాన్ని నడిపించడం ద్వారా యోగా శాంతిని చేకూర్చగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. “దురదృష్టవశాత్తు, నేడు ప్రపంచం మొత్తం ఉద్రిక్తత, అశాంతితో సతమతమవుతోంది. అనేక ప్రాంతాల్లో అస్థిరత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో యోగా మనకు శాంతి మార్గాన్ని చూపుతుంది. మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేసుకోవడానికి, తిరిగి సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్ యోగా” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. “యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది” అని ఆయన తెలిపారు.

## విశాఖ యోగా వేడుకలపై ప్రధాని మోదీ ప్రశంసలు..



**విశాఖపట్నం,జూన్ 21 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగియడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చూపిన చొరవ, కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యోగా దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గత నెల రోజులుగా మంత్రి లోకేశ్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆయన నిరంతర పర్యవేక్షణ వల్లే కార్యక్రమాలు ఇంతటి ఘన విజయం సాధించాయని ప్రశంసించారు. యోగాను కేవలం వ్యాయామంగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక వేడుకగా ఎలా నిర్వహించవచ్చో లోకేశ్ చేసి చూపించారని కొనియాడారు. అంతేకాకుండా, 'యోగాంధ్ర' పేరిట చేపట్టిన కార్యక్రమాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో లోకేశ్ సఫలీకృతులయ్యారని ప్రధాని మోదీ ప్రశంసించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక ఐక్యతను కూడా సాధించవచ్చని ఈ కార్యక్రమాల ద్వారా నిరూపితమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# యోగా డే సూపర్ హిట్

- ప్రజల సహకారంతోనే గ్రాండ్ సక్సెస్ అయింది
- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించే అవకాశమిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు
- నాడు దీపావళి వద్దంటే మానేశారు...నేడు యోగాడేకి రమ్మంటే తరలి వచ్చారు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నాం
- విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేసిన మంత్రులు,అధికారులకు సీఎం ప్రశంస



**విశాఖపట్నం,జూన్ 21 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సూపర్ హిట్ అయిందని, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉదయం 6 గంటలకు యోగా చేసే ప్రదేశానికి రావాలని ఔత్సాహికులకు పిలుపునిస్తే తెల్లవారు 2 గంటల నుంచే వేదిక వద్దకు చేరుకున్నారని అన్నారు. కార్యక్రమం నిర్వహణకు ప్రకృతి సహకరించడంతో పాటు వరుణదేవుడు కూడా కరుణించాడని తెలిపారు. యోగా చేయాలనుకున్న చోటుకు 3,03,654 మంది క్యూఆర్ కోడ్ తో వచ్చారని వెల్లడించారు. ఒకే వేదిక వద్ద 3 లక్షల మందికి పైగా యోగా చేయటం, 22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు చేసిన సూర్య నమస్కారాలతో రెండు గిన్నీస్ రికార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించామని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం అనంతరం విశాఖపట్నం కలెక్టరేట్ లో మంత్రులు, అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...“యోగా డే లో పాల్గొనేందుకు 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 20 లక్షల మందికి ధృవపత్రాలు ఇవ్వాలనుకున్నాం కానీ 1.80 లక్షల దాకా సర్టిఫికేట్లు తీసుకుంటున్నారు. యోగా పట్ల ప్రజల్లో అవగాహన లేకపోయినా, లాభం లేదని భావించినా కార్యక్రమానికి రారు. యోగాతో ఉపయోగం ఉందని భావించటం వల్లే తెల్లవారు ఝామున 2 గంటల నుంచి రావడం ప్రారంభించారు. పదేళ్లుగా ప్రధాని మోదీ చేసిన కృషి ఫలించింది. 170 దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారు. ఇవాళ ఒక్కరోజే ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల 10 కోట్ల మంది ప్రజలు యోగాలో భాగస్వామ్యయ్యారు. యోగా కొందరిది కాదు..అందరిదీ. యోగా ప్రతీ ఒక్కరికీ అవసరమే అనే భావనను ప్రధాని మోదీ తీసుకొచ్చారు.' అని సీఎం చంద్రబాబు కొనియాడారు.

**నాడు దీపావళి వద్దంటే మానేశారు...నేడు యోగాడేకి రమ్మంటే తరలి వచ్చారు ..** యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి మంత్రులంతా బాగా పనిచేశారని సీఎం ప్రశంసించారు. “అధికార యంత్రాంగం, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో చిన్నపాటి ఇబ్బంది కూడా రాకుండా ఏర్పాట్లు చేశారు. టెక్నాలజీ ఉపయోగించి, కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షించారు. ప్రజాప్రతినిధులు సంఘీభావంగా పని చేశారు. విశాఖపట్నం అంటే నాకు అమితమైన అభిమానం. విశాఖ కలెక్టరేట్ తో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇక్కడే ఉన్నాను. తుఫాన్ ధాటికి చెట్లన్నీ పడిపోయి అప్పుడు నగరం కళావిహీనంగా మారింది. ఆ సమయంలో 11 రోజుల పాటు ఇక్కడే ఉండి సాధారణ స్థితికి తీసుకొచ్చాను. ఇలాంటి సమయాల్లో ప్రజలు బాధలో ఉండి ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉంటారని, చంద్రబాబు ఆదుకుంటారు అనే నమ్మకంతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని.. తాను రెండు సార్లు సీఎంగా పనిచేసినా ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని గతంలో ప్రధాని మోదీ నాతో అన్న మాటలు జీవితంలో మర్చిపోలేను. దీపావళి రోజున టపాసులు కాల్చ వద్దని పిలుపునిస్తే ఒక్క టపాసు కూడా విశాఖలో పేలలేదు. యోగాలో పాల్గొనాలని నిన్న పిలుపునిస్తే అర్ధరాత్రి 2 గంటల నుంచే వచ్చేశారు.

# ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోనే సీతారామారావు



**ఏలూరు,జూన్ 21 (వార్తాప్రభ) :** ఏలూరు బార్ అసోసియేషన్ కి శుక్రవారం నాడు జరిగిన ఎన్నికల్లో కొనే సీతారామారావు ప్యానల్ ఘన విజయం సాధించింది.బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ గా కొనే సీతారామారావు ను ఎన్నికల అడ్ హాక్ కమిటీ శనివారం రాత్రి అధికారికంగా ప్రకటించింది,శుక్రవారం ఏలూరు బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో అబ్బినేని విజయ్ కుమార్,కొనే సీతారామారావు ప్యానల్ పోటీపడ్డాయి,ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది,చివరకు విజయం కొనే సీతారామరావు నే వరించింది. ,కౌంటింగ్ కూడా పూర్తి పోలీస్ బందోబస్త్ మధ్య సాగింది,కొనే సీతారామారావు ప్యానల్ విజయం సాధించడం తో కొనే వర్గీయులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి, కోనే సీతారామారావు 170 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్ గా నిస్సంకర కృష్ణారావు 225 ఓట్లు అదేవిధంగా జనరల్ సెక్రటరీ నోముల రాముడు 150 ఓట్లు జాయింట్ సెక్రటరీ ఇబ్రహీం షరీఫ్ కు 90 ఓట్లు కోశాధికారి గండికోట సీతారామరాజుకు 159 ఓట్లు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జీ విజయభాస్కర్ కు 32 ఓట్లు లైబ్రరీ సెక్రటరీ కే కృష్ణ కిషోర్ కు 50 కోట్లు అంతేకాకుండా లేడీ రిప్రజెంటేటివ్ గా ఈ కనకదుర్గ భవాని కి 8 ఓట్ల మెజార్టీతో మొత్తం మీద సీతారామారావు పానెల్ విజయం సాధించింది. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం సీతారామరావు బార్ అసోసియేషన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులు కోనే సీతారామారావు ప్యానల్ బృందాన్ని అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం లాయర్లకున్న ఇబ్బందులను తొలగించేందుకు వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా జిల్లా కోర్టు ప్రాంగణంలో అందరికీ టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే లాయర్లకు భోజనం సదుపాయాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. జూనియర్ లాయర్లు కు ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీరియల్ న్యాయవాదులు సలహాలు తీసుకొని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనకున్న పరిమితిలో కోర్టు ప్రాంగణంలోనూ జూనియర్ లాయర్లకు అందరికీ తగు న్యాయం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని అధ్యక్షులు కొనే సీతారామారావు తెలియజేశారు.


## PUBLIC NOTICE

Under instructions from my client Kosuru Satyagopal S/o Kosuru Sobhanadhra Acharyulu, residing at H.No. 4-96, P-20-23, SRS Sai Sri Residency, Sri Hari Nagar, Moosapet, Hyderabad, I hereby inform the general public that a Rectification Deed (Document No. 148/2019) dated 28.12.2018, executed between Kosuru Satyagopal S/o Kosuru Sobhanadhra Acharyulu and Manchineni Maruti W/o M Krishnarao, pertaining to the property situated at Krishna District, Vijayawada Registration District, Patamata Sub-Registrar's Office Area, Vijayawada Town, Sitaramapuram, Boyapativari Street, Revenue Ward No. 11, Block No. 1, N.T.S. No. 18, Municipal Old Ward No. 23, Current Ward No. 27/4, Old Assessment No. 2601 afterwards Assessment No. 25601F, New Assessment No. 210582, Door No. 33-12-7, Total Immovable Property situated as Second floor, Flat no. SF 2, in the apartment building named "Bhaskar Towers" and registered as Document No. 148/2019 in the office of the Sub-Registrar of Patamata, Vijayawada, has been lost / misplaced and is not traceable despite diligent search.

The said document was in the custody of my client and is currently missing.

Any person who finds the said document or has any claim, right, or objection in respect of the said Rectification Deed is hereby requested to contact the undersigned within 7 days from the date of this publication. Failing which, it shall be presumed that there are no objections and my client will proceed to obtain a certified copy of the said document from the concerned Sub-Registrar Office.

**PAMARTHY RATHNAKAR**
**Advocate for Kosuru Satyagopal**
**Office Address: G2, KP Towers Enikepadu Vijayawada**
**Contact Number: 8977019985**
**Date: 19.06.2025**



**విజయవాడ 2వ అడిషనల్ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టు**

I.P.No : 80/2024

**గుర్రం దుర్గాప్రసాదు**
--------పిటీషనర్
**మరియు**
**బొర్రా సాంబయ్య వగైరాలు**
--------రెస్పాండెంట్స్

To,
**R8** డోగుపర్తి సన్‌గేశ్వరరావు తండ్రి సుబ్బారావు, రిటైర్డ్ డి.జి.మ్ BSNL, మాచవరం, విజయవాడ-4
**R16** గుర్రం హరికుమార్ తండ్రి శ్రీరామ ఆంజనేయులు డోర్ నెం.21-9/4-8/2ఎ పశుపుతోట, 4వ క్రాస్ రోడ్డు మధురానగర్, విజయవాడ

పై నెంబరు I.P.లో రెస్పాండెంట్సు 8 మరియు 16లకు నోటిసు నిమిత్తం ది.30-6-2025వ తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంట్సుకు ఏమైనా ఆక్షపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టులో గం॥ 10.30లకు హాజరైయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్ష మందు తీర్మానించబడును.

ఇట్లు
**పి.శేషుమోహన్**
**పిటీషనర్ తరపున అడ్వకేటు**
**గోపువారివీధి, గవర్నర్‌పేట, విజయవాడ**


# భవిష్యత్తులో గేమ్ చేంజర్‌గా మారనున్న యోగా..

- నిత్య యోగ సాధనతో...ఆరోగ్యం, సంపద...
- యోగా విశిష్టత ప్రతి ఒక్కరూ ఆచరించాలి..
- వైభవంగా సాగిన అంతర్జాతీయ యోగా వేడుకలు
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, జూన్ 21 (వార్తాప్రభ) :** భారత దేశ వారసత్వ సంపద అయిన యోగా భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్‌గా మారనున్నదని ఆరోగ్య సంపదకు నిత్య యోగాసనాలు ఆచరించాలని యోగాసనాల వేడుకలు ముగింపు కాదని, నిత్య యోగాసాదనకు ఆరంభమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం యోగాసనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మీ, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిసిపి కె.జి.వి సరిత, మాజీ మంత్రి పీతల సుజాత, ఏపిఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ తదితరులు వేలాంధిమందితో కలిసి యోగాసనాలను ఆచారించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ నెల రోజుల పాటు నగరంలోని యోగా స్ట్రీట్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బది, స్వచ్ఛంద సంస్థలు, యోగా ఆసోసియేషన్, యోగా వాకర్స్, తదితర అసోసియేషన్లు, మాజీ సైనికులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో యోగాసనాలను ఆచరించడం జరిగిందన్నారు. వారందరూ నేడు వేలాంధిగా తరలివచ్చి యోగాసనాలు ఆచరించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని 605 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 5,454 ప్రాంతాలలో 8 లక్షల 50 వేల మందికి శిక్షణ ఇచ్చి కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారంగా యోగాసనాలు ఆచరించారన్నారు. యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు.యోగాతో మానసిక ప్రశాంతత కలిగి ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ స్వర్ణాంధ్ర%-%2047, వికసిత్ భారత్‌తో లక్ష్యాన్ని చేరుకుని ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత మన భారతీయులదే అని అన్నారు. ఒత్తిడిని దూరం చేసి శారీరక మానసిక ఉల్లాసానికి ప్రకృతి ప్రసాధించిన గొప్ప వరం యోగా అని అన్నారు. ప్రతీ ఉద్యోగి రోజులో కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం వల్ల మనలో రోగ నిరోధక శక్తి పెరిగి రక్త ప్రసరణ మెరుగుఅవుతుందన్నారు.యోగాలోని ప్రతి ఆసనంతోనూ ప్రత్యేక ప్రయోజనాలు ఉంటాయని, ఆరోగ్య కర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. 45 నిమిషాల సరళ యోగాసనాలను అచరించడం వల్ల మధుమేహం, రక్తపోటు, ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చునని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా గిన్నీస్ వరల్డ్ రికార్డులో అందరిని భాగస్వాములను చేస్తూ నెల రోజుల పాటు యోగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. మే 21వ నుండి ప్రతీ రోజు ఒక్కొక్క థీమ్‌లతో బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోను పర్యాటక ప్రాంతాలలోను నిర్వహించుకున్నామన్నారు. కృష్ణానదిలో వాటర్ క్రాఫ్ట్ %-% ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డులో నమోదు కావడం మన జిల్లాకు గర్వకారణమన్నారు. అందరూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఒత్తిడిని దూరం చేసి మానసిక ఉల్లాసానికి యోగా సాధ్యపడుతుందని నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు అన్నారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి ముఖ్యంగా అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సాగిన కళాత్మక ప్రదర్శన, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను పోరాట పటిమను గుర్తుచేస్తూ నిర్వహించిన ప్రదర్శన ప్రతి ఒక్కరిలో దేశ భక్తి స్ఫూర్తిని నింపింది. స్వచ్ఛాంధ్ర%-% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఆర్డివో కె. చైతన్యలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫ్లోటింగ్ యోగాలో వరల్డ్ రికార్డు సాధించడంలో పాల్గొని ముఖ్య భూమిక నిర్వహించిన యోగాఅసోసియేషన్ సభ్యులకు, నెల రోజుల పాటు యోగా మాసోత్సవాలలో పాల్గొన్న జిల్లా అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సర్టిఫికెట్లు

## జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**కాకినాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో జరిగినది.అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కొనే చర్యలలో భాగంగా మొక్కలు నాటి, కార్యాలయ భాగంపై కూల్ రూఫ్ పెయింటింగ్ వేయడం, చలి వేంద్రాల ఏర్పాటు,పోలీసు సెంట్రీ పోస్టులలో ఫ్యాన్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టారు.జిల్లాలో సబ్ డివిజన్ల పరిధిలో అన్ని సర్కిళు ,,పోలీసు స్టేషన్లు పోలీసులు తమ తమ కార్యాలయాలను, పరిసరాలను శుభ్రపరుస్తు,స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## ఎం.ఎస్.ఎన్ చారిటిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**కాకినాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** స్థానిక ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలను ఆచరించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రమణ్యం నేతృత్వం వహించగా, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జి. సాయినంద కుమార్, వైస్ చైర్మన్ లావణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్.రామకృష్ణ, వి.గోవింద్, జి.శ్రీనివాస్, సి.హెచ్.శ్రీహరి రావు నాయుడు,జి. మేరీ విజయ కుమారి, పి. ధనలక్ష్మీ, కేసరి శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.యోగ దినోత్సవం సందర్భంగా యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందనే సందేశాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.విద్యార్థుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

## నడుపూరు పాలసంఘం అధ్యక్షునిగా చీర్ల కృష్ణ



**పెడన,జూన్ 21 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని నడుపూరు గ్రామ పాలసంఘం అధ్యక్షునిగా చీర్ల కృష్ణ ఎన్నికయ్యారు. గుడ్లవల్లేరు చిల్లింగ్ సెంటర్ పరిధిలోని నడుపూరు సంఘం అధ్యక్ష పదవికి ఎన్నిక అనివార్య మయింది. ఈ నేపథ్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.చీర్ల కృష్ణ ను పలువురు అభినందించారు

## పోలవరం లో వంటశాల భోజన హాలు ప్రారంభం



**పెడన,జూన్ 21 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండల పోలవరం గ్రామంలో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వంటశాల భోజనశాల గదు లను శనివారం ప్రారంభించారు. కారుపర్తి సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుమారులు వీటిని నిర్మాణం చేసారు. ప్రారంభం కార్యక్రమం కి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు గూడూరు మాజీ సర్పంచ్ అన్నం హరీ రామ కృష్ణ సర్పంచ్ నాగరాజు మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాస్ గ్రామంలో ఐదు గుళ్ళ పల్లి గ్రామానికి చెందిన చేనేత సహకార సంఘాల మేనేజర్ లు పలగాని మహేష్ కూటమి నాయకులు కార్యకర్తలు విద్యా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రతి శనివారం అన్నప్రసాద వితరణ



**విస్సన్నపేట,జూన్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శంకు చక్ర సహిత శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో పసుపులేటి అంజయ్య నాయుడు జయ శ్రీ దంపతులు వితరణతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ ట్రస్ట్ నిర్వాహకురాలు సౌజన్య నాయుడు సుబ్బారావు తెలియజేశారు. ప్రతి శనివారం స్వామివారి హనుమాన్ చాలీసా పారాయణం ధూప దీప నైవేద్య ఆరాధన అనంతరం దాతల సహకారంతో నిత్య శనివార అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న భక్తులతో పాటు పరిసర ప్రాంత మండలాలలోని వలస కార్మికులు కూడా స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె తెలియజేశారు.

## శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం





**విజయవాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** సత్యనారాయణపురం చిత్తరంజన్ గ్రేడ్- 2 శాఖ గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది.గ్రంథాలయ పాఠకులను ఉద్దేశించి గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలన్నారు. యోగాతో క్రమశిక్షణ పరిపూర్ణ ఆరోగ్యం మనసు ప్రశాంతత లభిస్తాయన్నారు. ప్రతి రోజు యోగ, ధ్యానం, వ్యాయామం చేయటంవల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించగలుగుతారన్నారు. ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని బిపి షుగర్ కంట్రోల్ లో ఉంటుందన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ప్రతి పాఠకులు ప్రతిరోజు యోగా చేయటం వల్ల జ్ఞాపకశక్తి సామర్థ్యత ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ఉన్నత స్థానాలు అధిరోహించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలంటే యోగ నిత్యజీవితంలో ఒక భాగం కావాలన్నారు. అనేక ప్రయోజనాలు గురించి వివరించారు.

## హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయలో ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమాలు





**హనుమాన్ జంక్షన్,జూన్ 21 (వార్తాప్రభ) :** స్థానిక బాపులపాడు లోని సిద్ధార్థ విద్యాలయ యందు అంతర్జాతీయ యోగా డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణం గుర్తుచేస్తూ విద్యార్థులందరూ ఉదయం 6 గంటలకే స్కూలుకు చేరుకుని ఎంతో శ్రద్ధగా యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులతో పాటుగా యోగా ట్రైనర్ నరహరశెట్టి మహేష్, బాపులపాడు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఏఎన్ఎ పి జయమ్మ, సిహెచ్ఓ ప్రియా మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. యోగా ట్రైనర్ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులందరూ యోగాసనాలు వేయడంలో మెలుకువలు తెలుసుకుని సూర్య నమస్కారాలు, మెడిటేషన్ మరియు ప్రాణాయామం అభ్యసనం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా అభ్యసనం చేసినట్లయితే విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా జ్ఞాపకశక్తి పెంపొందించుకుని చదువులో చురుకుగా ఉంటారని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ యోగ అభ్యసనాన్ని మన దైనందిక జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈరోజు విశాఖపట్నం లో జరుగుతున్న యోగా కార్యక్రమం గురించి విద్యార్థులకు తెలియజేస్తూ మన రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఏ విధంగా ఇంటర్నేషనల్ యోగ డేని నిర్వహించారు ఆ కార్యక్రమం గురించి తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో స్కూల్ యొక్క అధ్యాపకులు పిఈటి సాయి ప్రసాదు అలాగే కొంతమంది తల్లిదండ్రులు కూడా పార్టిసిపేట్ చేసి విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు సక్సెస్ - ఎంపీడీవో చిన్న రాట్నాలు





**విస్సన్నపేట,జూన్ 21 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ టెక్నో కళాశాల ప్రాంగణంలో 5000 మంది యోగ కార్యక్రమం విజయవంతమైందని ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు కూటమి నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), ఆకుల రాధ, జనసేన నాయకులు అడపా శ్రీనివాసరావు, కంభంపాటి బద్రీనాథ్,మురుగుల ప్రసాద్ నవీన్ బిజెపి నాయకులు జి మధు తదితరులు పాల్గొన్నారు. యోగా అనేది ఒక ఎక్సర్సైజ్ కాదని ఆత్మను శరీరాన్ని ఏకం చేసి ఏకాగ్రత పెంచే మరపురాని మహోన్నత సాధనమని యోగా చేయటం వలన మన శరీరం ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. 5000 సంవత్సరాల నుండి జ్ఞాన%శీ% యొక్క అంతర్భాగం యోగా ప్రత్యేక స్థానం గా ఉంటుందని అని చెప్పటంలో ఎలాంటి అతిశక్తి లేదన్నారు. యోగ అంటే శారీరక వ్యాయామం కేవలం కొన్ని ఆసనాలు శ్వాస ప్రక్రియ మాత్రమేనని కొందరు అనుకుంటూ ఉంటారని వాస్తవానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి ఆత్మశక్తిల కలయకే యోగ అని వారు తెలియజేశారు. యోగాసనాలు సమయంలో ప్రశాంత వాతావరణంతో పాటు అరగంట ముందు కాఫీ టీ పాలు వంటి వాటిని తీసుకోవచ్చని 27 యోగ ప్రాక్టీసేస్ ముందు ఆపై ప్రాణాయామం చివరగా ధ్యానం ఉండాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించేందుకు మేము సైతం అన్న చందంగా ముందుకు వచ్చిన వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డికి ప్రత్యేక అభినందనలను స్పెషల్ ఆఫీసర్ చక్రాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు ఎస్ ఐ రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




**నందవరం, జూన్ 21 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగలదిన్నెలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. జాన్సన్ గారి ఆధ్వర్యంలో,బాలసాహిత్తవేత్త,బాలబంధు గద్వాల సోమన్న కలం హలం కదిలించగా "శ్రేష్టమైనది యోగ" గీతం సత్యనారాయణ గళంలో అమృతం పోసుకుంది.విద్యార్థులంతా తెల్లని దుస్తుల్లో కదిలే మేఘాలై కనువిందు చేశారు.యోగలో భాగంగా వ్యాయామం ఉపాధ్యాయుని పర్యవేక్షణ లో అద్భుత యోగాసనాలు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిత్య జీవితంలో యోగ యొక్క ప్రాధాన్యత వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యాకమిటి చైర్మన్,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాలల్లో రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం !

**గుడివాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లాలో గల ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లకు రెండవ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.బి.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్/ కన్వీనర్ శ్రీమతి ఓ.మంజులా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, 8వ తరగతి పాసైన యువతి యువకులు అర్హులన్నారు. ఊఅ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ఆన్లైన్ ద్వారా జూలై 15 వ తేదీలోపు దరఖాస్తు చేసుకొన వలెను, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో తమ దగ్గరలో ఉన్న గవర్నమెంట్ ఐ.టి.ఐ నందు జూలై 17వ తేదీలోపు వెరిఫికేషన్ చేయించుకోవలెను. పూర్తి వివరాలకు 08674-295953, 8297574757 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## 1000 విద్యార్థులతో యోగాభ్యాసం



**మార్కాపురం, జూన్ 21 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మార్కాపురం బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 1000 మంది విద్యార్థులతో యోగాభ్యాసం జరిగింది ఈ కార్యక్రమానికి మార్కాపురం ఎంఈఓ 2 శార్వాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పిడి పిఈటి పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**కోడూరు, జూన్ 21 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలో గల శ్రీ చామర్తి ప్రకాశరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం హై స్కూల్ గ్రౌండ్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధా ప్రవీణ్, లయన్స్ క్లబ్ కోడూరు మండలం అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, జనసేన పార్టీ నాయకులు కోట రాంబాబు, కాగిత రామారావు, పలువురు గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు






**హనుమాన్ జంక్షన్,జూన్ 21 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దాయిగుంట లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ యోగా ఆరోగ్యాన్ని,ప్రశాంతతను పెంపొందిస్తుందని ప్రతి ఒక్కరూ యోగా అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారని విద్యార్థులకు సూచి ంచారు. ప్రధానోపాధ్యాయులు స్వయంగా ఆసనాలు వేస్తూ విద్యార్థుల్లో యోగా అభ్యాస అభిరుచిని పెంపొందించారు. గ్రామ సర్పంచ్ వద్దాది త్రినాధ రావు, గ్రామ ప్రముఖులు వజ్జ రాము, నాగరాజు , సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ, పంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ పని మనుషులు, సంయుక్తంగా మద్దాయిగుంట పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా ట్రైనర్ రొంపెల్లి అచ్యుత్ వివిధ ఆసనాలు వేసి విద్యార్థులకు ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

## బొక్క బెనర్జీ కి నివాళులు అర్పించిన ఎన్నారై ఎగిరి బాబు



**విస్సన్నపేట,జూన్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగల గ్రామపంచాయతీకి చెందిన సీనియర్ టిడిపి నాయకులు బొక్కబెనర్జీ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు ఆయన పార్థివ దేహానికి పూలదండలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు దొడ్డ నరసింహారెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, గరిమెళ్ళ భాస్కరరావు, నిగామాను సూరిబాబు, వర్ర వెంకన్న, గాదె కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో స్వర్ణాంధ్ర ఆంధ్ర కార్యక్రమం



**విజయవాడ, జూన్ 21 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్- 2 శాఖా గ్రంథాలయం సత్యనారాయణపురం నందు మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ సంపన్న, ఆరోగ్యకరమైన, మరియు సంతోషకరమైన జీవితం కోసం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రంథాలయం ర్యాక్స్ లలోని పుస్తకాలను దుమ్ము ధూళి, దులిపి పరిశుభ్రపరచడమైనది. గ్రంథాలయ ఆవరణలోని గార్డెన్ మరియు ఆవరణను పరిశుభ్ర పరచడమైనది.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, సిబ్బంది మరియు పాఠకులు పాల్గొనడమైనది.

## అక్రమంగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మట్టి తరలింపు



**జి.కొండూరు,జూన్ 21 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండలం కవులూరు గ్రామ శివారులో నాగపూర్- విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం భూ సేకరణ జరిపిన పొలంలో అదే గ్రామంలోని అధికార పార్టీ కి చెందిన ఒక ఆసామి గ్రీన్ ఫీల్డ్ హైవే కి చెందిన మట్టిని శనివారం ఉదయం అక్రమంగా తన పొలంలోకి తరలిస్తున్నాడు. కోట్లాది రూపాయల ప్రజా ధనంతో కేంద్ర సర్కార్ ఈ రహదారి నిర్మిస్తుంది.భూ సేకరణకు సంబంధించి సదరు బడా రైతు నష్టపరిహారం కింద ఇటీవల ప్రభుత్వం నుంచి కోటి రూపాయలుపైనే లబ్ధి పొందాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన నాయకుడే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కి చెందిన భూమిలో ప్రొక్లైన్ (జె సి బి) పెట్టి పొలం మెరక పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వి ఆ మట్టిని ట్రాక్టర్ తో తన సొంత పొలంలోకి తరలించాడు. అదేమని కొంతమంది మీడియా పాత్రికేయులు ఆసామి ని ప్రశ్నించగా ఇది నా భూమి నా భూమి లో మట్టిని నా పొలంలోకి తోలుకుంటున్నానని సమాధానం ఇచ్చాడు.గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మరియు రెవెన్యూ అధికారులు స్పందించి గుట్టుచప్పుడు కాకుండా మట్టిని తరలిస్తున్న నాయకుడిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మొక్కలు నాటిన ఆర్డీవో



**తిరువూరు,జూన్ 21 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కొరకు ఆర్డీవో కే మాధురి తో కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ కొలిగిపోగు నిర్మల మున్సిపల్ కమిషనర్ కే మనోజ కౌన్సిలర్లు హుస్సేన్ సురేంద్ర జీడిమల సత్యవతి శేఖర్ బాబు కాంట్రాక్టర్ మధు కొలిగిపోగు చంటి మరియు అధికారులు పాల్గొన్నారు

## శరీరం, ఆత్మ, మనసులను ఏకం చేసే ప్రక్రియ "యోగ"





**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు గరికపాటి మోహన్ రావు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో కలిసి యోగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.యోగా అనేది కేవలం వ్యాయామం కాదు,ఇది శరీరం,మనస్సు,ఆత్మలను ఏకం చేసే ఒక ప్రాచీన పద్ధతి,యోగా యొక్క అనేక ప్రయోజనాలను స్మరించుకోవడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన మంచి రోజు యోగా రోజని గరికపాటి తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది %-% శరీరాన్ని బలోపేతం చేస్తుంది,సౌలభ్యాన్ని పెంచుతుంది,రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.మానసిక ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం.ఒత్తిడిని తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది,మానసిక ప్రశాంతతను అందిస్తుంది.ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని తెలియజేస్తూ,యోగాను కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా,మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీవాసులు,రాఘవేంద్రరావు,బుచ్చిరెడ్డి ,పట్టాభిరావ్ ు,ప్రభాకర్,ఆకుల లక్ష్మణ్,జితేందర్,గణేష్ ముదిరాజ్,మహేష్ యాదవ్, రాము,శ్రీనివాస్,కృష్ణ,కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ జూన్ 21 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యువ దినోత్సవ సందర్భంగా శనివారం జెడ్పిహెచ్ఎస్ సూరారం కాలనీ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు యాదగిరి హాజరయ్యారు. శిక్షకులు పండిట్ రవిశంకర్ శిష్యులు వెంకటేష్ వివిధ ఆసనాలను బస్త్రిక కపాల్ పాతి అన్ లో మీలోమా సూర్య నమస్కారాలు త్రికోణాసన్ తడాసన్ వృక్షాసన్ రకరకాలసనాలను విద్యార్థులకు వివరించారు. యోగా ద్వారా ఈ కవిత సాధించవచ్చని, వివిధ రోగాలను తగ్గించుకోవచ్చని, ధ్యానం ద్వారా చదువుకున్న విషయాలు ఎక్కువ గుర్తు ఉండడానికి అవకాశం ఉంటుందని వివరించారు. యోగ ద్వారా వైద్యం ద్వారా నయంకాని రోగాలు కూడా నయమవుతాని వివరించారు. ఈ కార్యక్రమంలో కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని చెట్లు పెంచి ప్లాస్టిక్కు నిషేధించాలని సూచించారు.

## యోగా దినోత్సవం లో పాల్గొన్న యం. పి.లు ఈటల రాజేందర్, భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 21(వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర చౌరస్తా వెస్ట్ సైడ్ వద్ద రవీందర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమం లో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలు చేయాలి

**వికారాబాద్, జూన్ 21(వార్తాప్రభ):** నిత్య జీవితంలో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతిరోజు యోగాసనాలు చేయడం వల్ల మనిషి ఆరోగ్యకరంగా ఉండడం జరుగుతుందని ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే తాను అనుకున్న విజయాలను సాధించవచ్చు అని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ బ్యాక్ గ్రౌండ్ లో యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఫంక్షన్స్... జీరో బిల్ రెస్టారెంట్స్!!

- ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావుడి (ఊపెకుహ) ● పిలవని పేరంటాలకు ఎగబడి వస్తున్న బద్మాష్ జనం ● అంచనా తప్పి బిక్కముఖం వేస్తున్న నిర్వాహకులు ● పెళ్లిళ్లు, తద్దినాలు ఫంక్షన్ ఏదైనా ముక్క బొక్క తినడమే ● అడిగిమరీ పీకలదాకా మెక్కుతున్న అవుటర్స్ ● ప్లేట్లు పట్టి దర్జాగా తిని వెళ్ళుతున్న స్టైలిష్ బెగ్గర్స్ ● లీడర్లు, జర్నలిస్టుల వెంబడి అదనపు వ్యక్తులతో పరేషాన్

**వార్తాప్రభ ప్రత్యేక కథనం!!**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావుడి (ఊపెకుహ) ఇది ఏదో సినిమా డైలాగు పక్కా నిజ జీవితంలో జరిగే సంఘటనలను ఆధారం చేసుకుని రాసినదిగా ప్రస్తుత సమాజంలో సుస్పష్టంగా నిర్ధారితం అవుతున్నది. ఫంక్షన్లు... బిల్లు కట్టడం అవసరంలేని రెస్టారెంట్లుగా పిలవని పేరంటాలకు ఎగబడి వస్తున్న జనంకు మారిపోయినవి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సందేహం అంతకంటే లేదు. వివరాల్లోనికి వెళితే.... పెళ్లిళ్ళు, తద్దినాలు, పుట్టినరోజు వేడుకలు, రిటైర్మెంట్ ఫంక్షన్లు, కర్ణ వేదన కార్యక్రమాలు, శ్రీమంతాలు , హాఫ్ సారీ సెరీమని ఇలా ఒక్కటేమిటి ఏ ఫంక్షన్ అయినా వారికి అనవసరం.. టెంట్ కనబడిందా? ఫంక్షన్ హాల్లో గుమగుమలు ముక్కుకు తగిలాయా? అంతే ఇక పిలవని ఫంక్షన్లకు సైతం దర్జాగా నిర్వాహకుల బంధువుల వలె వెళ్లి పీకల దాకా మెక్కి వస్తున్నారు. పిలవని పేరంటాలకు ఎగబడి వస్తున్న బద్మాష్ జనం వలన అంచనా తప్పి బిక్కుముఖం వేస్తున్నరు నిర్వాహకులు. పిలిచినటువంటి బంధువులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు సరియైన భోజనం లభించక చెడ్డ పేరు మోస్తున్నారు. ప్లేట్లు పట్టి దర్జాగా తిని వెళ్ళుతున్న స్టైలిష్ బెగ్గర్స్ కడుపు నింపుకోవడమే ధ్యేయంగా ఎక్కడ ఫంక్షన్లు ఉంటాయో తెలుసుకొని మరి వెళ్తున్నారు. ఇక మరీ ముఖ్యంగా ఫంక్షన్లు ఫెయిల్ కావడానికి కారణం ఆప్యాయంగా పిలిచిన లీడర్లు, జర్నలిస్టులు, సంఘ నాయకులు, ప్రతినిధుల వెంట వచ్చే అదనపు వ్యక్తుల వలన అని పలువురు బహిరంగంగా చుట్టాలతో, మిత్రులతో తమ ఆవేదన వెళ్లగకుతుండడం తీవ్ర ఆందోళన, బాధను కలుగజేస్తున్నది. 300 మందికి అంచనా వేసుకుని ఫంక్షన్ నిర్వహిస్తే 400 నుండి 450 మంది వరకు అంటే 100 నుండి 150 మంది వరకు అదనంగా వస్తే ఆ కార్యక్రమం ఏ విధంగా అపశృతి పాలవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా పొట్టలు పెంచే ఉచిత స్టైలిష్ బెగ్గర్స్ ఈ కథనంతో అయిన మారి పిలవని పేరంటాలకు వెళ్లకుండా ఉంటారేమో వేచి చూద్దాం...!!

# శ్వాస మీద ధ్యాసే యోగ!!

- తనువును, మనసును ఏకం చేసే సాధనం ● యోగాతో మానసిక ప్రశాంతత, శారీరక శ్రేయస్సు యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ ● రామగుండం ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**శ్వాస మీద ధ్యాసే యోగ అని రామగుండం ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం ఎన్టీపీసీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత మాట్లాడుతూ......తనువును, మనసును ఏకం చేసే సాధనం యోగా అని తెలిపారు. యోగాతో మానసిక ప్రశాంతత, శారీరక శ్రేయస్సు లభిస్తుంది అని అన్నారు. వివిధ యోగాసనాలు ఆచరించి, ఆరోగ్యవంతమైన జీవనశైలి గురించి పలు సూచనలను క్లుప్తంగా తెలియజేశారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉద్యోగుల కోసం ఏడు రోజులపాటు యోగా శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అని స్లోగన్ ఇచ్చారు. ఈ వేడుకలలో వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, హెచ్వోడీలు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, డిఎంఎస్ సీనియర్ సభ్యులు, యూనియన్ల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగాతో పూర్తిస్థాయి క్రమశిక్షణ!!

- భౌతిక, మానసిక ఆరోగ్యం మెరుగు ● యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలి
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**యోగాతో పూర్తిస్థాయి క్రమశిక్షణ కలుగుతుందని అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. లెక్చరర్లు సిబ్బంది విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జై కిషన్ మాట్లాడుతూ..... యోగాతో పూర్తిస్థాయి క్రమశిక్షణ కలుగుతుందని అన్నారు. దైనందిన జీవితంలో నిత్యం ఒక గంటపాటు యోగా చేసినట్లయితే భౌతిక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది అని అన్నారు. యోగాతో మానసిక ఉల్లాసం, శరీర దృఢ త్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ విధిగా యోగాను అలవాటూ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్.సి.సి. అధికారులు తిరుపతి, జ్యోష్న, సరిత, ప్రవీణ్, శ్యాం, శ్రీనివాస్, సతీష్, ఉష, సుబేదార్, కుమార్, పాటిల్ వర్షిత, ట్రినిటీ డిగ్రీ కళాశాల, సేక్రేడ్ హార్ట్ హైస్కూల్, సింగరేణి హై స్కూల్, సెయింట్ క్లేయర్ హై స్కూల్, సచ్ దేవా హై స్కూల్, కేంద్రీయ విద్యాలయం, ఇండియన్ మిషన్ స్కూల్ ఎన్.సి.సి. క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూలై 2న నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ 13వ ఆవిర్భావ సమావేశం



**మల్కాజిగిరి జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మతోన్మాదుల శక్తులను ఎదుర్కోవడానికి నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సంస్థ ఏర్పడ్డదని ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ ఆనంద్ అన్నారు. జులై 2వ తేదీ తార్నాకలోని మర్రి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ 13వ ఆవిర్భావ సమావేశం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. శనివారం మల్కాజ్ గిరి ఇందిరా నెహ్రూ నగర్ లోని హిల్ చర్చిలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్క ఏలియా ఆధ్వర్యంలో ప్రార్థన కూడిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిషప్ సంజయ్ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సంఘం ఆవిర్భావ వేడుకలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులు మత పెద్దలు గురువులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిలింగ్ రాష్ట్ర నలుమూలల నుంచి నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు సంజయ్ ఆనంద్, బక్క ఏరియా, మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్, మత పెద్దలు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వార్తా ప్రభ
## హైదరాబాద్

## సాంప్రదాయపు యోగ సర్వరోగ నివారిణి!!

- యోగాతో పూర్తిస్థాయి క్రమశిక్షణ
- భౌతిక, మానసిక ఆరోగ్యం మెరుగు
- ఆర్జీవన్ చరిత్రలో 1763 మందితో యోగాసనాలు ● జనరల్ మేనేజర్ లలిత్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**సాంప్రదాయపు యోగ సర్వరోగ నివారిణి అని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1763 మందితో యోగాసనాలు వేసి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ..... యోగాతో పూర్తిస్థాయి క్రమశిక్షణ కలుగుతుందని అన్నారు. దైనందిన జీవితంలో నిత్యం ఒక గంటపాటు యోగా చేసినట్లయితే భౌతిక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది అని అన్నారు. యోగాతో మానసిక ఉల్లాసం, శరీర దృఢ త్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ విధిగా యోగాను అలవాటూ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒత్తిళ్లకు యోగాతో ఫుల్ స్టాప్!!

నిత్య యోగా సాధనతో ఆరోగ్యం
రెగ్యులర్ యోగాతో మైండ్ కంట్రోల్
రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)**ఒత్తిళ్లకు యోగాతో ఫుల్ స్టాప్ పెట్టవచ్చని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు శని వారం పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు వేసి యోగతో కలిగే ఉపయోగాలను క్లుప్తంగా వివరించారు. నిత్య యోగా సాధనతో ఆరోగ్యం లభిస్తుంది అని అన్నారు. రెగ్యులర్ యోగాతో మైండ్ కంట్రోల్ లో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఫిట్నెస్ కాపాడుకోవాలని సూచించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ యోగా శిక్షకులతో పోలీసు అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు.

## శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి శ్రీ మానస దేవి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



**కీసర,నాగారం,జూన్ 21:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నరాయ చెరువు కట్ట పై శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి, శ్రీ మానసా దేవి దేవస్థానం జీర్ణోద్ధరణ ప్రతిష్ట కార్యక్రమం మహోత్సవమును అంగరంగ వైభవంగా దాతల సహకారంతో విగ్రహ ప్రతిష్ట వేద పండితులతో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ ర్యాల అశోక్ యాదవ్, ర్యాల కృష్ణ యాదవ్, ర్యాల రమేష్ యాదవ్, యాదమ్మ,దేవమ్మ, కృష్ణ, నవీన్, శ్రీకాంత్,మామిళ్ళ శ్రీనివాస్, దాసరి దన్ రెడ్డి, దాసరి రాంరెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌకుట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లా బోయిన సత్యనారాయణ, బొల్లా బోయిన శ్రీశైలం, గూడూరు కృష్ణారెడ్డి, కుమ్మరి నాగులు,రజిని, ఎల్లయ్య, నాగారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ర్యాల అరవింద్ యాదవ్, గూడూరు ఆంజనేయులు గౌడ్, అన్నము రాజు శ్రీనివాస్, రజనీకాంత్, బద్రీనాథ్, చిన్నము రాజు సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అభివృద్ధికి అందలం.. కూటమి బేఫికర్!

ఏపీలో కూటమి సర్కారు అనుసరిస్తున్న అభివృద్ధి మంత్రానికి ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధిపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 62 శాతం మంది ప్రజలు రాష్ట్రంలో అభివృద్ధి పనులు వడివడిగా సాగుతున్నా యని చెప్పగా.. 32 శాతం మంది మాత్రం ఇంకా వేగంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే.. మొత్తంగా కూటమి ప్రభు త్వానికి కీలకమైన అభివృద్ధి రంగం ప్రజలతో కూడా జై కొట్టించుకుంటుండడం గమనార్హం. వీటిలో ప్రధానంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో సాగుతున్న పెట్టుబడులపై కసరత్తు.. ప్రజల్లో కొత్త ఆశలు రేపుతోంది."పెట్టుబడులు వస్తే.. మాకు ఉద్యోగాలు లభిస్తాయన్న ఆశ ఉంది" అని యువత ఎక్కువగా చెప్పుకొస్తున్నారు. ఇక, కూలి పనులు చేసుకునేవారు కూడా.. రాష్ట్రంలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతోందని.. దీంతో తమకు రోజు వారీ పనులు దొరుకుతు న్నాయని అభిప్రాయపడ్డారు. అంటే.. పెట్టుబడుల ద్వారా లభించే, లభిస్తున్న పనులపై ప్రజల్లో సంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖ చేస్తున్న పనులపై గ్రామీణ ప్రజలు ఆనందంతో ఉన్నా రు. ప్రధానంగా రహదారుల నిర్మాణం, ఇంటింటికీ తాగునీరు, గోశాలల నిర్మాణం వంటివి వారిని ఆనందానికి గురి చేస్తున్నాయి.సంక్షేమ పథకాల విషయానికి వస్తే.. గత ఏడాది అక్టోబరులో ప్రారంభించిన ఉచిత సిలిండర్ల పథకంపై మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా ఇస్తామన్న కూటమి సర్కారు.. ఆ హామీని అక్టోబరు నుంచి అమలు చేస్తోంది. ఇక, మరోకీలమైన సంక్షేమ పథకం 'తల్లికి వందనం.' దీనికి కూడా మంచి మార్కులే పడ్డాయి. ఈ పథకాన్ని ఇటీవలే ప్రారంభించారు. ఒక్క రోజులోనే 80 శాతం మంది లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో రూ.13000 చొప్పున ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ నిధులు ఇచ్చారు. దీనిపై ప్రజల్లో మంచి స్పందనే లభిస్తోంది.ఇక, పేర్లు మార్చి.. పరపతి పెంచుకున్నారన్న టాక్ కూడా వినిపిస్తోంది. గతంలో వైసీపీ హయాంలో ఏ పథకం చేపట్టినా.. ముందు జగనన్న.. వెనుక జగనన్న ఉండేవి. అయితే.. కూటమి సర్కారు వచ్చాక.. అప్పటికే ఉన్న వాటికి మేధావులు, విద్యావేత్తల పేర్లు(ఉదాహరణకు సర్వే పల్లి రాధాకృష్ణన్) పెట్టారు. అలానే సమాజంలో గుర్తింపు పొందిన వారి పేర్లు(ఉదాహరణకు డొక్కా సీతమ్మ) పెట్టారు. వీటిపై మధ్యతరగతి ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే.. అటుఅభివృద్ధి, ఇటు సంక్షేమం విషయంలో మెజారిటీ ప్రజలు మంచి మార్కులే వేయడం గమనార్హం.

## శ్రీ వెంకటేశ్వర యోగా సేవ కేంద్రం ఆధ్వర్యంలో యోగా ప్రదర్శన

**వందలాది మందితో కన్నుల పండుగగా యోగాసనాలు**





**విజయవాడ పశ్చిమ, జూన్ 21: (వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం విజయవాడ భవానిపురం శాఖ 1, కేసి హై స్కూల్ (సరస్వతి నిలయం) వార్ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం భవానిపురం లోని ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు లోని అన్నా క్యాంటీన్ వద్ద కన్వీనర్ గుండు జనార్ధన రావు (వితరణ యోగి), బోధన యోగాచార్యులు ఎం. నాగేశ్వరరావు(కళాధర యోగి) ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. తొలుత కేసి హై స్కూల్ నుంచి అన్న క్యాంటీన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ యోగ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ యోగా యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రపంచంలో నేడు 175 దేశాల్లో యోగాకు మంచి ప్రజాదరణ ఉందని చెప్పారు. యోగాను ప్రజలు తమ జీవన శైలిలో భాగంగా మార్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగాభ్యాసకులు శిరంశెట్టి వెంకటేశ్వరరావు, వక్కల గడ్డ శ్రీధర్, తేలుగుంట్ల రాజా, సమ్మెట హరిబాబు, ఐ. భాస్కర్, చావా హరి, నారిండి కిషోర్, జె .శ్రీనివాస రావు, యు. ఉపేంద్ర గుప్తా,పి. కన్నన్ తదితరులు పాల్గొన్నారు. వందలాదిమంది ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేయడం జరిగింది.

## విజయవాడ పాతబస్తీలో రెండు చోట్ల దేవాదాయ ట్రస్టు కట్టడాలు
## ఈ నెల 27 న బహిరంగ వేలం

**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పాతబస్తీలో శ్రీ పారేపల్లి ధర్మ రామానుజ కూటమి చెందిన పాత పెంకుటిని ఈనెల 27వ తేదీన ఉదయం 12 గంటలకు శ్రీ విద్యేశ్వర స్వామి దేవస్థానంలో అద్దెకు ఇచ్చేందుకు బహిరంగ పాట నిర్వహిస్తున్నట్లు ఈవో కే వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు 20 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాలు విజయేశ్వర స్వామి దేవస్థానంలో పొందవలసినదిగా ఈవో తెలిపారు. అలాగే పాతబస్తీ శ్రీ కాంచనపల్లి కనకాంబ ట్రస్ట్ చెందిన పాత పెంకుటిని ఈనెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు గంటలకు శ్రీ విద్యేశ్వర స్వామి దేవస్థానంలో అద్దెకు ఇచ్చేందుకు బహిరంగ పాట నిర్వహిస్తున్నట్లు ఈవో కే వెంకటరెడ్డి మరో ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు 20 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాలు విజయేశ్వర స్వామి దేవస్థానంలో పొందవలసినదిగా ఈవో తెలిపారు.

# కృష్ణా మిల్క్‌యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా 11 వ,అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు





**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయ డెయిరీ విజయవాడ ఆవరణలో యోగాంధ్రాకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రభుత్వ కార్యదర్శి(ఆహార శుద్ధి, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ)చిరంజీవి చౌదరి హాజరయ్యారు. ప్రముఖ యోగా గురువు శివ పర్యవేక్షణలో చిరంజీవి చౌదరి ,ఛైర్మన్ చలసాని ఆంజనేయులు , మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , పాలక వర్గ సభ్యులు,అధికారులు మరియు సిబ్బంది యోగసనాలు చేశారు.అనంతరం చిరంజీవి చౌదరి మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తుందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుతుందని తమ విశ్వాసం తెలియజేశారు. ఈసందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ కి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు కృష్ణా మిల్క్ యూనియన్ఈ యోగాంధ్రా లో పాలు పంచుకోవడం చాలా ఆనందం గా ఉందని తెలిపారు.చైర్మన్ మాట్లాడుతూ యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా అందరి ఆరోగ్యం కి ఉపయోగపడేఒక అభ్యాసం. యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ప్రశాంతతను కూడాఅందిస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి, ఏకాగ్రతను పెంచడానికి యోగా సహాయపడుతుందని, యోగను ప్రతిఒక్కరూ తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. 35 ఏళ్లు పాల సంఘానికి అధ్యక్షులుగా సేవలందించిన కృష్ణాజిల్లా బాపులపాడు మండలంకొత్తపల్లి గ్రామానికి చెందిన దివంగత బొబ్బ విమలాదేవి మనవడు సత్యజిత్, మైక్రోసాఫ్ట్ డైరెక్టర్, సియాటెల్,యు ఎస్ ఏ......ని శాలువాతో ఘనంగా సత్కరించారు. పాడి రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానానికిఎదగడం కృష్ణా మిల్క్ యూనియన్ కి ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని రాష్ట్రప్రభుత్వ సహాయ సహకారంతో కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి, మరింత కృషిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు మాట్లాడుతూ సమితి సిబ్బంది అందరికీ యోగాడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని ప్రతిరోజు యోగాని దినచర్యగాచేసుకుని తమ కుటుంబాలతో ఆరోగ్యంగా గడపాలని పిలుపునిచ్చారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లోఘనంగా యోగాంధ్ర మరియుఅంతర్జాతీయ యోగా డే




**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం శ్రీవిద్యాంజలి హైస్కూల్ విద్యార్థులతో సూర్య నమస్కారాలు,పద్మాసనం, వజ్రాసనం, సిద్దాసనం, ప్రాణాయామం, కాపాలభాతి, భ్రమరి మరియు ధ్యానం మొదలగు యోగా ప్రక్రియలు నేర్పించి, ప్రాక్టీస్ చేపించామని డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఈ ఆరోగ్య మహాయజ్ఞం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని శ్రీనివాసరావు అన్నారు.తమ పాఠశాల టైంటేబుల్ నందు ప్రతిరోజూ ఒక పీరియడ్ యోగా క్లాస్ నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. విద్యార్థులకు సంస్కార వంతమైన చదువుతో పాటు యోగా మరియు ఆరోగ్య సూత్రాలు బోధి స్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్లు కఠారి జ్యోత్స్న, బూరడ నాగమణి, షాలిని, కమర్ జహాన్,సుధీర్, నరసిం హారావు, జబినా, సువర్ణ, ముంతాజ్, జబినా బేగం,ఫర్హానా, మరియు విద్యార్థులందరూ ఆనందంగా యోగా ప్రక్రియలు నిర్వహించామని ప్రధానోపాధ్యా యరాలు కే జ్యోత్స్న తెలిపారు.

## మచిలీపట్నం పింగళి వెంకయ్య మెడికల్ కళాశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం.

### వైద్య విద్యార్థులతో యోగా సాధన చేయించిన డాక్టర్ స్నేహ.








**మచిలీపట్నం జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ఆదర్శనగర్ లో గల పింగళి వెంకయ్య మెడికల్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రకృతి ప్రదేశంలో ఈ యోగ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. యోగ గురువులు రవిశంకర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు డాక్టర్ స్నేహ, డాక్టర్ నిఖిల, ఇందిర యోగా యొక్క విశిష్ట తెలిసే విధంగా యోగాసనాలను వేయించారు. మన దైనందిత జీవితంలో యోగా ప్రతి రోజు క్రమం తప్పకుండా ఒక ప్రణాళిక బద్ధంగా చేసే సాధన అన్నారు.ఈ సందర్భంగా పింగళి వెంకయ్య మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులలో యోగ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక , శారీరక ఉల్లాసం పొందవచ్చు అన్నారు. వైద్య విద్య లో యోగ ప్రతిరోజు సాధన చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యురాలు, మచిలీపట్నం ఈఎస్ఐ హాస్పిటల్ డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న స్నేహ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశ యోగులు, ఋషులు అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. 2014 అక్టోబర్ ఐక్యరాజ్యసమితిలో యోగా గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలిసే విధంగా నరేంద్ర మోడీ సందేశం అందించడం తో ప్రతి సంవత్సరం జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండర్ రవిశంకర్ పాత్ర కూడా ఉందన్నారు. 2015 జూన్ 21 నుండి అమల్లోకి వచ్చింది అన్నారు. 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నాము అన్నారు.యోగ తనువు, మనసును ఏకం చేసి శరీరంలో ఉన్న అన్ని రుగ్మతలను తొలగిస్తుందని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రాణాయామం, ధ్యాస ,యోగ ఆధ్యాత్మిక చింతనతో పాటించే నియమాలు స్వయం అభివృద్ధి కార్యక్రమంగా వర్ణించారు. శరీర రుగ్మతలతో పాటు మానసిక రుగ్మతలకు కూడా దీని ద్వారా తొలగిపోతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్యజీవితంలో ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగాసనాలు సాధన చేయాలని తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగులు ,మహిళలు, వృద్ధులు ,యువతి ,యువకులు విద్యార్థులు ఒత్తిడి తొలగించుకునే విధంగా యోగాలో భాగమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి సుదర్శన క్రియ చేయటం శరీరంలో మార్పుల గమనిస్తూ మెరుగైన ఫలితాలు పొందవచ్చు అన్నారు.యోగా అనంతరం యోగ గురువులను పింగళి వెంకయ్య మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఆశాలత శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డిప్యూటీ సూపరెన్టెంట్ శ్రీనివాస్, ఆర్ఎంఓ నిరంజన్, యోగా గురువులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా డెవిల్స్ ఆధ్వర్యములో యోగా దినోత్సవ వేడుకలు.

### పవిత్ర కృష్ణా నదీ తరంగాలపై సామూహిక శవాసనాలు,పద్మాసనాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భముగా అసోసియేషన్ ప్రాంగణములోని పవిత్ర కృష్ణా నదీ తరంగాలు పైన శవాసనాలు , నీటి పై పద్మాసనాలు , సూర్య నమస్కారములు నిర్వహించారు. సుమారు 300 మంది ఆక్వా డెవిల్స్ సభ్యులు 30 నిమిషములు ఆసనములు వేశారు. ఆక్వా డెవిల్స్ లైఫ్ చైర్మన్ , మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. పిలుపు మేరకు దేశవ్యాప్తముగా యోగాసన కార్యక్రమాలు జరుగుతున్నాయని , ఇందువల్ల భారతదేశానికి ప్రపంచవ్యాప్తముగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గత 30 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తముగా ఈ యోగాసనకార్యక్రమములు అత్యంత ప్రతిష్టాత్మకముగా నిర్వాహిస్తున్నారన్నారు. ఆక్వా డెవిల్స్ అధ్వర్యములోవినూత్నముగా పవిత్ర కృష్ణానది జలాలపై యోగాసనముల కార్యక్రమమునిర్వహించటము ఎంతో స్ఫూర్తిదాయకమని , ప్రజలందరూ ఆరోగ్యముగా ఉండాలంటే యోగా చేయాలని , ఆరోగ్యము కోసము యోగా మంచి వ్యాయామమని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షులు లింగిపిల్లి రామకృష్ణ మాట్లాడుతూ పవిత్ర కృష్ణా నది జలాలపై యోగాసనాలు చేయాలని , అందుకు ప్రోత్సహించిన చైర్మన్ గోకరాజు గంగరాజుకి ధన్యవాదములు చెప్పారు. కార్యక్రమములో పాల్గొన్న సభ్యులకు , సహకరించిన పాతూరి నాగభూషణంకి ధన్యవాదములు చెప్పారు. ఈ నెల 11 వ తారీఖున ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ అద్వర్యములోవిజయవాడ పున్నమి హోటల్ బేరమ్ పార్కులో వరల్డ్ రికార్డ్ ఫ్లోటింగ్ యోగా కార్యక్రమములో అత్యధిక సంఖ్యలో పాల్గొని కలెక్టర్ ప్రశంసలు పొందామని చెప్పారు. ఈ కార్యక్రమములో అసోసియేషన్ కార్యదర్శి వై.వి.రమేష్ కుమార్ , ఉపాధ్యక్షులు గోపాళం సాంబశివరావు , బిజెపి స్టేట్ మీడియా ఇన్చార్జ్ పాతూరి నాగభూషణం , అమ్మిరెడ్డి రామిరెడ్డి , కె.వి.రామయ్య , టి.ఉమామహేశ్వర రెడ్డి , కె.ఎస్.రామచంద్రరావు , బిట్రా వెంకటేష్ , వెలగపూడి వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ



**విజయవాడ పశ్చిమ జూన్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**హరివిల్లు ఫౌండేషన్ వారు ఈరోజు వన్ టౌన్ లోని గాంధీజీ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం వినియోగించే మూడు వందల స్టీలు ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.రసిక్ సంఘ్వీ మాట్లాడుతూ హరివిల్లు ఫౌండేషన్ వారు గత నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న వివిధ సేవాకార్యక్రమాలు తాను చూసానని ఈరోజు స్కూలు పిల్లలకు నిత్యం ఉపయోగపడే ప్లేట్లను అందజేసే కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్..శశికాంత్ మాట్లాడుతూ ఇటీవల స్కూలులో పిల్లలందరూ మధ్యాహ్నం భోజనం చేయడానికి సరిపడా ప్లేట్లు లేవనే విషయం ప్రధానోపాధ్యాయులు ద్వారా తెలుసుకుని వెంటనే తమ ఫౌండేషన్ ద్వారా మూడు వందల స్టీలు ప్లేట్లను అందజేసామని, ఇకముందు కూడా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ ఫౌండేషన్ దృష్టికి తీసుకువస్తే తమకు వీలయినంత సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున రెడ్డి గారు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డా.శరత్ కుమార్, సహాయకార్యదర్శి యు. కనకారావు, సభ్యులు మానేపల్లి రామకృష్ణ, సాయి అఖిల మరియు పాఠశాల అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## సంపద సృష్టిస్తా అంటే ఇదేనా....? ఒక్కరోజు యోగా డేకి 300 కోట్లు ఖర్చు పెట్టడమా

**రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసరి కృష్ణారెడ్డి సూటిప్రశ్న**



**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసేది ఒకటి చెప్పేది ఒకటి అన్న తీరుగా చంద్రబాబు నాయుడు మాటలు ఉన్నాయి. ఈరోజు విశాఖపట్నంలో జరుగుతున్న యోగ దినోత్సవానికి ఏకంగా 300 కోట్లు ఖర్చుపెట్టి యోగ దినోత్సవం నిర్వహించడం ఎంతవరకు సబబు అని సంపద సృష్టిస్తా అని చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలకు చేసే చేతలకు సంబంధమే లేకుండా పోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసరి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని పదే పదే చెప్పిన చంద్రబాబు నాయుడు ఒక్కరోజు 300 కోట్లు ఖర్చు చేయడం సంపద సృష్టించడమౌతుందా అంటూ కేసరి కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు

## "ఇంద్రకీలాద్రి పై స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ"





**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల సన్నిధిలో శనివారం ఉదయం స్వచ్ఛ భారత్ కార్యక్రమమునకు అనుగుణంగా, పరిసరాలు స్వచ్ఛంగా ఉంచేందుకు స్వయంగా ఆలయ అధికారులు రంగంలో దిగారు. రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి దేవస్థానం రాజగోపురం ముందు "స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ" జరిగింది. ఆలయములోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ ఆలయ సిబ్బందితో పరిసరాల శుభ్రత, ఆలయస్వచ్ఛత గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆలయసేవలో భాగంగా వివిధ ప్రదేశాలు శుభ్రం చేసి,కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం నుండి శివాలయం వరకు శుభ్రం చేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతం

## గ్రీన్ యోగా నేపథ్యంగా స్వచ్ ఆరోగ్యం, స్వచ్ ఆలోచనలు - కలెక్టర్ లక్ష్మీష





**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎంజీ రోడ్ వద్దగల ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీష, జాయింట్ కలెక్టర్ కె. ఇలేకియా మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీష మాట్లాడుతూ, ఈ నెల "గ్రీన్ యోగా" అంశంతో జరిపిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై మరియు శుభ్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉందన్నారు. యోగా, స్వచ్ఛత, ప్రకృతి, ప్రేమ అనే మూడు అంశాలను సమన్వయంతో కలిపిన ఈ ప్రత్యేక కార్యక్రమం విశేష స్పందన పొందిందని, ప్రజల జీవనశైలిలో శుభ్రత అనేది భాగం కావాలని, యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతో కలిపి తీసుకువచ్చే స్వచ్ఛ కార్యక్రమాలు సమాజాన్ని మంచి మార్గంలో నడిపిస్తాయి అని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె. ఇలేకీయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే అలవాటు పెంచుకోవాలని, యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుతూ, సామూహికంగా శుభ్రతపై శ్రద్ధ తీసుకోవడం అవసరం అని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతినెలా ఓ కొత్త అంశంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటం ఆనందకరం. ఈనెల 'స్వచ్ ఆరోగ్యం %-% స్వచ్ ఆలోచనల'తో నిర్వహించిన గ్రీన్ యోగా కార్యక్రమం ప్రజల్లో చైతన్యం కలిగించింది. ఇదే తరహాలో ప్రతి సచివాలయ పరిధిలో కూడా స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో యోగా, స్వచ్ఛత గురించి అవగాహన కల్పించేందుకు ఇంద్ర గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద యోగ చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు, గ్రీన్ యోగాలో భాగంగా పర్యావరణాన్ని పర్యవేక్షించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కె. చైతన్య, డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, విద్యార్థులు, యోగా అభ్యాసకులు, పాల్గొన్నారు.

## అదికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల బాధ్యత రాహిత్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### ప్రజా సమస్యలు పరిష్కరించాలి అంటూ పాదయాత్ర చేపట్టిన "బిజెపి నేత" రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం నరకయాతన పడుతూ వేలాది మంది వాహనదారులు ఉద్యోగాలకు వెళ్లాలన్నా, బయటకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలన్న,చదువుకునే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా రోడ్ల పరిస్థితి బాగు లేక నరకం చూస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ నాయకత్వంలో,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ సమక్షంలో,డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షతన శనివారం హాఫీజ్పేట్ మంజీరా రోడ్డు నుండి చందానగర్ మున్సిపల్ కార్యాలయం వరకు ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ,వేసవికాలం మొత్తం విశ్రాంతి తీసుకుని బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ అధికారుల నిర్లక్ష్యం,ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను భారతీయ జనతా పార్టీ భుజాలపై వేసుకొని సమస్యల పరిష్కార దిశగా ప్రజా పోరాటం చేస్తున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అని. వర్షాకాలం నెత్తిమీదికి వచ్చిన సమయంలో అధికారులు ఇప్పుడు మత్తు నిద్ర వదిలి ఎక్కడ రోడ్డు అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తూ రాక్షసానందం పొందుతున్నారు,తస్మా జాగ్రత్త ప్రజలను ఇబ్బంది పెడితే వదిలే ప్రసక్తే లేదని అధికారులను,ప్రజా ప్రతినిధులను హెచ్చరిస్తూ,నిలిచిపోయిన రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి రోడ్ల సమస్యలపై వినతి పత్రం రాసి జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గ కన్వీనర్,కో - కన్వీనర్,రాష్ట్ర జిల్లా డివిజన్ మాజీ- నూతన అధ్యక్షులు,మహిళా మోర్చా, యువ మోర్చా,వివిధ కాలనీ ఆదిత్య అపార్ట్మెంట్స్,వినాయక నగర్,ప్రకాష్ నగర్,ఏపీ ఎన్జీవో కాలనీ,సాయిరాం టవర్స్,వైశాలి నగర్, ఆల్విన్ కాలనీ,మైత్రి నగర్,మదీనాగూడ,కల్కి హైట్స్,ఆర్టీసీ కాలనీ,మై హోమ్ జెవెల్,ఇంజనీరింగ్ ఎంక్లేవ్,హుడా కాలనీ,గంగారం మొదలగు కాలనీవాసులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తన తనయుడు హవినాష్ తో...సుజనా చౌదరిని కలిసిన బీజేపీ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజ కవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ను సీనియర్ బీజేపీ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు తన తనయుడు బీజేపీ యువ నాయకులు హవినాష్ తో కలిసి శనివారం హైదరాబాద్ లోని సుజనా చౌదరి ని ఆయన స్వగృహంలో పరామర్శించారు. మే నెలలో లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే! ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి ను శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. సుజనా ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని ప్రజా సేవకు పునరంకితం కావాలనివారు ఆకాంక్షించారు. ఇదిలావుండగా సుమారు ఐదు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న పోతిన వెంకటేశ్వరరావు వైజాగ్ లో ఉంటూ ప్రత్యేక ప్రకృతి సిద్ధమైన వైద్య సేవలు పొందుతున్నారు. తనకు ఆరోగ్యం సహకరించక పోయినా తన తనయుడు బీజేపీ యువ నాయకులు పోతిన హావినాష్ సహాయంతో వైజాగ్ నుండి సుజనా చౌదరి ని పరామర్శించడానికి హైదరాబాద్ వెళ్లడం ""అది కదా అభిమానం అంటే" అనక తప్పదు.

## కాచవరం ప్రభుత్వ పాఠశాలకు 15000 విరాళం



**ఇబ్రహీంపట్నం, జూన్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కాచవరం ప్రాథమిక పాఠశాలకు 15,000 విరాళం అందించారు విశ్రాంత ఉద్యోగి ఎలక్ట్రికల్ ఇంజనీర్ హాజీ మొహమ్మద్ ఖలీల్ రెహమాన్. పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా విజ్ఞప్తి మేరకు విరాళం అందించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగి అయినా ఎలక్ట్రికల్ ఇంజనీర్ హాజీ మొహమ్మద్ ఖలీల్ రెహమాన్ గతంలో ఇదే పాఠశాలకు 80,000 నగదు, విద్యార్థుల స్నాక్స్ బ్యాక్స్ వాటర్ బాటిల్స్, పాఠశాలలో మొక్కలు కొరకు, రాత పుస్తకాలు అందించారు. విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు ఖలీల్ రహ్మాన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్లో 11వ, అంతర్జాతీయ యోగ దినోత్సవం





**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ కార్యక్రమం , హాస్పిటల్ పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీమతి ఓ . మాధవి దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అలాగేఇంటెన్సిఫైడ్ టీబీ సర్వే లో భాగం గా టీబీ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం ( ఫుడ్ బాస్కెట్ ) కూడా అందించారు. ఈ ఫుడ్ బాస్కెట్ లో కంది పప్పు, రాగి పిండి, సెనగలు, వేరుశెనగ గుళ్ళు, వంట నూనె, గోధుమ పిండి, బెల్లం అందించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీమతి ఓ మాధవి , షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ సూపరింటెండ్ డాక్టర్ శివ ప్రసాద్ , ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, టీబీ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను ఒకటొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం.

### పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 9.10 కోట్లతో నూతనంగా చేపడుతున్న మంచినీటి పైప్ లైన్ పనులకు,బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మొదటగా నల్లగండ్ల హుడా కాలనీ లో గల సాయి గ్రీన్ మెడోస్ లో రూ. 24.50 లక్షలతో మంచినీటి పైప్ లైన్ పనులకు, నల్లగండ్ల హుడా కాలనీ లోనీ ఎపిస్టెమో స్కూల్ సర్కిల్ నుండి రామ్కీ ఆర్బిట్ గేట్ వరకు రూ. 8.50 కోట్లతో బిటి రోడ్డు,రాంకీ కాస్మోస్ నుంచి నవోదయ కాలనీ వరకు రూ. 36.00 లక్షలతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజల్లో నిత్యం మమేకమై,బస్తీ వారీగా సమస్యలను గుర్తించి,సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అనేక అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు. వీటిలో మంచినీటి పైప్ లైన్లు,భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు,ఫ్లై ఓవర్ల నిర్మాణం,పాత పైప్ లైన్లను పునఃనిర్మాణం,పార్కుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు ఉన్నాయి అని ఆయన తెలిపారు. మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ,కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది. రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో గచ్చిబౌలి డివిజన్ నీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,హెచ్ఎండిఏ అధికారులు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయకండి

### రోడ్డు ఆక్రమించి విక్రయ సామగ్రి పేర్చకండి వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ ఏ సీ పి ..రామచంద్రరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పాతబస్తీలో వ్యాపారులు, వినియోగదారులు ఇష్టానుసారంగా విక్రయ సామాగ్రి, మోటార్ సైకిళ్లు రోడ్డు పక్కన అడ్డదిడ్డంగా పెట్టడం సరైంది కాదని వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ ఏ సీ పి రామచంద్రరావు అన్నారు. శనివారంవెస్ట్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి స్థానికులకు అక్రమ ఆక్రమణలు, అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1 సెక్టార్ సిఐ ఉమామహేశ్వరరావు, ఆర్ఎస్ఐ శ్రీధర్, వారి సిబ్బంది పాల్గొన్నారు. వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గరలో వున్న మొహిద్దిన్ వీధి , గాంధీ పార్క్ రోడ్డు లో మున్సిపల్ కాంప్లెక్స్ లోని ఐరన్ షాపులవారు, ఆ రోడ్డు కు ఇరువైపులా ఉన్న షాపుల వారి యొక్క సామాగ్రిని రోడ్డు పై పెట్టడం, పాదచారులు వాహనదారులు రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నందున షాపు యజమానులకు రోడ్డుపై పార్క్ చేస్తున్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 21 (వార్తప్రభ)**పట్టణంలోని కొత్త వేంకటేశ్వర స్వామి వీధి నందు పి ఏ రాయప్ప తనయుడు ఫిజియోథెరపీ డాక్టర్ సునీల్ చే నూతనంగా ఏర్పాటు చేసిన "డా. సునీల్ ఫిజియోథెరపీ మరియు అడ్వాన్స్ స్పోర్ట్ ఇంజ్యూరీ క్లినిక్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్లు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు






**విజయవాడ పశ్చిమ జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్లోను, ఏ.సి.పి. ఆఫీసుల్లోనూ, డి.సి.పి.ఆఫీసుల్లో, ఎస్.బి. సి.సి.ఆర్.బి. ఆఫీసుల్లోనూ,పనికిరాని సామాన్లను తీసివేసి శనివారం ఉదయం శుభ్రపరిచారు. పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలు శుభ్ర పరచడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ముఖ్య ఉద్దేశంతో అధికారులు, సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్లలో, కార్యాలయాలలో పరిశుభ్రతను పాటించి శుభ్రపరిచారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క ఆరోగ్య పరిరక్షణ, వృత్తి పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలని ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, అధికారులు సంబంధిత సబ్ డివిజన్లలో శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

## కెబిఎన్ కళాశాల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవం

### అబ్బురపరిచే యోగాసనాలతో విద్యార్థుల ప్రతిభలు









**విజయవాడ పశ్చిమ, జూన్ 21:(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి. యోగ శిక్షకులు డి.హేమచంద్రరావు విద్యార్థుల చేత యోగాసనాలు, సూర్యనమస్కారాలు చేయించారు. అబ్బురపరిచే యోగాసనాలతో విద్యార్థులు తమ తమ ప్రతిభను చాటుకున్నారు. యోగా గురువులు యోగ సాధన ద్వారా మానసిక చైతన్యం ఉత్తేజితం అయ్యే విధానాన్ని వివరించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జి విభాగాల నుంచి 1500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిరమిడ్లతో పాటు వివిధ ఆసనాలను యోగ డిప్లమో విద్యార్థులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.పవన్, ఎన్.సాంబశివరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి-. జిల్లా కలెక్టర్.

**మచిలీపట్నం జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి నగరంలోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద గల కలెక్టరేట్ పెట్రోల్ బంక్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణంలో సమతుల్యత జరగాలంటే పచ్చదనం పెంపుదల చేయాలని ఇందుకోసం ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, ఏవో ఆంజనేయ ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన జీవన విధానానికి "యోగ" అద్వితీయం

**తాడిబోయిన రామస్వామి యాదవ్**




**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):**కొత్తగూడ సఫారీనగర్ న్యూబ్లూమ్ హైస్కూల్,ఆవరణలో శనివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు వి.రామారావు అసోసియేషన్ సభ్యులు,ఔత్సాహికులతో యోగ ఆవశ్యకతను వివరించి ఆసనాలు,ప్రాణాయామం చేయించారు.అనంతరం అసోసియేషన్ కన్వీనర్ టి.రామస్వామియాదవ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అవలబింపజేయటానికి చేసే ప్రయత్నమే ఈ యోగా దినోత్సవం అని అన్నారు.మనసుని శరీరంను ఏకం చేయటమే యోగమని,యోగం అంటే కలయిక అని తెలిపారు.యోగా అనగా ఆసనాలు,ప్రాణయామం, ధ్యానం చేయడం ద్వారా శరీరం,మనసు ఉల్లాసంగా ఉంటుందని తెలిపారు.ధ్యానం వలన మానసిక రుగ్మతలు తగ్గి మానసిక ప్రశాంతత ఏర్పడతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, అధ్యాపకులు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి ఆందోళనను తగ్గించి, ప్రశాంతతను ప్రసాదించేది "యోగ"




**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):**చందానగర్ లోని పి జె ఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది.పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్,తరిగొప్పుల స్వేత,జగన్నాథం,బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మనించారు.అనంతరం వారు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విదానమని అన్నారు.ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషదం యోగ అని అన్నారు.మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైన ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు.అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని,అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు.ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.

# శాశ్వత భారతీయ తత్వాన్ని "యోగా" ప్రతిబింబిస్తుంది

**కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):**అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ పార్క్ లో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరం (యోగ వేదికా) కు ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ విచ్చేసి ప్రారంభించారు.అనంతరం యోగ సాధన లో పాల్గొని ధ్యానం చేశారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యోగా కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు ఆయన యోగా బృందానికి తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు,ఒక భూమికి యోగా,ఒకే ఆరోగ్యం" అని కూడా అన్నారు,ఇది వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం విడదీయరానివి అనే కీలకమైన సత్యాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు.ఈ బుద్ధిపూర్వకత ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన జీవనశైలిని ఎంచుకోవడానికి అనుమతిస్తుందని,మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడంలో,మనం భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభిస్తామని,ఇది వసుధైవ కుటుంబకం - ప్రపంచం ఒక కుటుంబం అనే శాశ్వత భారతీయ తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు తెలంగాణ మరవలేనివి.

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ):**ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు.తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు.ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త అని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్ సోమదాస్,వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,యాదాగౌడ ్,గోవింద్ చారీ,కే రాంచందర్,భేరి రాంచందర్ యాదవ్,సంగారెడ్డి, సాయన్న,నిరంజన్,పద్మారావు, గోపాల్ యాదవ్,బస్వయ్య,రాజ్ కుమార్,శ్రీనివాస్,యాదగిరి, సుధాకర్,సత్యనారాయణ,నరసింహ,సుధాకర్ రెడ్డి,రవీందర్,మహేష్ చారీ,మల్లేష్ యాదవ్,నయీమ్,కృష్ణ, నటరాజ్,తుకారామ్,అనిల్, పంచాంక్షరీ యాదవ్,మహిళా నాయకురాళ్లు సౌజన్య, భాగ్యలక్ష్మి,కుమారి,లక్ష్మి,జయ,సుధారాణి,గౌసియా,కళ్యాణి, ముంతాజ్ బేగం,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో ఘనంగా "వరల్డ్ మ్యూజిక్ డే"



**శేరిలింగంపల్లి,జూన్ 21 (వార్తాప్రభ)** :మాదాపూర్ లోని శిల్పారామం లో ప్రపంచ సంగీత దినోత్సవం ( వరల్డ్ మ్యూజిక్ డే ) సందర్భాంగా గాత్రం, వేణువు, వీణ,వయోలిన్, మృదంగం ,తబలా కళాకారులూ ప్రదర్శనలు ఇచ్చారు.కీర్తన శిష్య బృందం కర్ణాటక గాత్రం,శేషం రమణ శిష్య బృందం వేణువు,విద్యాసాగర్ శిష్య బృందం మ్రిదంగం పై,రాధికా శ్రీనివాసన్ శిష్య బృందం వయోలిన్ పై,శాంతి చంద్రిక శిష్య బృందం వీణ పై,ప్రకాష్ శిష్య బృందం తబలా పై అన్నయ్య కీర్తనలు,త్యాగరాజ కృతులు,రామదాసు సంకీర్తనలు,మొదలైన పాటలతో అలరించారు.గురువులందరిని గౌరవంగా సత్కరించుకున్నారు.

# ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,**




**కీసర, నాగారం, జూన్ 21:(వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాల దగ్గర నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ తో పాటు పలువురు నాయకులతో కలసి లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు,ఈ పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశం లభిస్తుంది.ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, అధికారులు,మండల,మున్సిపల్,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కోల కృష్ణ యాదవ్, ముప్పా రామారావు, జోహార్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేరుగు ముత్యాలు యాదవ్, గా,యాష్కి శంకర్ గౌడ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపేట్ శ్రీనివాస్, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మైనార్టీ సోదరులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పై మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి



**మల్కాజిగిరి : జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు బహుజనుల ఆత్మగౌరవ ప్రతిక వీరనారి చాకలి ఐలమ్మ, బహుజన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని శనివారం గౌతమ్ నగర్ డివిజన్ ఐ ఎన్ నగర్ కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రజక సంఘం అధ్యక్షులు వి ప్రవీణ్, కార్యదర్శి కాసర్ల నాగరాజు ఏం లక్ష్మణ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ గత సంవత్సరం మినీ ట్యాంక్ బండ్ పై రజక యూత్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే కొందరు నాయకుల ప్రోద్భలంతో విగ్రహాన్ని తొలగించాలని, గత రెండు రోజుల క్రితం స్థానిక కార్పొరేటర్ ట్యాంక్ బండ్ పై ఎలాంటి విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని అధికారులకు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు గతంలో కార్పోరేటర్ ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని మాకు తెలిపారు. ఇప్పుడు వద్దు అనడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలు తెలుసుకునేందుకు విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్ని రాజకీయ వర్గాల వారు ప్రజలు సహకరించి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వి సతీష్ కొలనుపాక శ్రీకాంత్ మల్లయ్య ఏం యాదగిరి టి సిద్దులు ఏం బాబు ఏ తిరుపతి ఆర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కే.యం. ప్రతాప్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ జూన్ 21, (వార్తాప్రభ) :** రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ జన్మదినం సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నందానగర్, అయోధ్య నగర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా, సిపిఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కె.యం. ప్రతాప్ కే దక్కుతుందన్నారు. ప్రతాప్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సహాయ సహకారాలను అందించాలని భగవంతుని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాభక్ష, ముహమ్మద్ సిరాజ్, షేక్ బాబు మియా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మహమ్మద్ పాషా, గరిగే రమేష్ ముదిరాజ్, నక్క ప్రకాష్, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, మహమ్మద్ రషీద్,మాద రమేష్,బిజిలి శంకర్, తెలంగాణ గౌస్ భాయ్,బాలరాజ్ చారి, పురుషోత్తం చారి,అచ్చిబాబు, శరభయ్య, రామ్ పాల్, సంజీవ్, సురేష్, బుచ్చిరెడ్డి,వెంకటరమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బూడిద రఘురాములు గౌడ్, మల్లం శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి రాజు, ఓం ప్రకాష్, మహమ్మద్ షాకీర్, మొయిన్,దాస్,ఉల్లి వెంకటేష్,జిట్టా రామేశ్వర్ రెడ్డి సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్,సామల రాఘవరెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, ఊరడి మల్లికార్జున్, పోతురాజ్ మహేందర్ కుమార్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్,మాలగౌని వెంకటేష్ గౌడ్, వహీద్, విజయ్ సింగ్, సలీం,ధనరాజ్, వడ్ల లక్ష్మణ్,పాస్టర్ స్మిత్ బాబు, విజయ్ కుమార్ జోషి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం





**కాప్రా,జూన్ 21:(వార్తాప్రభ)** 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవమును పురస్కరించుకొని యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో యోగ కార్యక్రమమును ఉదయము డా. రామ్ మరియు శ్రీమతి బిందు జ్యోతి ప్రజ్వలన కావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది ప్రాణాయామము మరియు తేలిక అయిన ఆసనాలు హేమ, మంజుల ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు డా. రామ్ మాట్లాడుతూ, "యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి అత్యంత అవసరమైన సాధన. ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలి" అని తెలిపారు.యోగా అనునది వ్యాయామము మాత్రమే కాదు. మనస్సు, ఆత్మ, శరీరము మూడింటిని సమతుల్యముగా చేసే ప్రక్రియే యోగ. ఇది ప్రాచీన భారత దేశ జీవన విధానము. ప్రస్తుత కాలములో పారిశ్రామీకరణము మరియు ఆధునిక పట్టణీకరణ అనుగుణంగా మారుతున్న అలవాట్లు వలన అందరికి సమాజములో జీవితములో అనేక ఒత్తిడులను , ఆటుపోటులను ఎదుర్కొని చిన్న చిన్న సమస్యలకే భంగపాటు కలిగి జీవితాలను ముగించుకొను చున్నారు. వీటినన్నిటిని అధిగమించడానికి యోగ అనునది ఒక సాధన లాగా ఉపయోగపడుతుంది. మంచి ఆరోగ్య కరమైన సమాజమునకు యోగ ఎంతో దోహద పడగలదని మరియు ఈ ప్రత్యేక అవసరాలు కల పిల్లల్లో ఏకాగ్రత, ఆందోళన, హార్మోన్ ల సమతుల్యతలను కావించునని డా. రామ్ తెలిపారు.తదుపరి పాల్గొన్న అందరి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి ఆరోగ్యకరమైన పానీయాలు మరియు స్నాక్స్ అందరికి అందించారు.

# నూతక్కి వారి కండ్రిక పాఠశాలల్లో యోగా ఆసనాలు




**చేజర్ల జూన్ 21 (వార్తాప్రభ)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నూతక్కి వారి కండ్రిక మోడల్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో శనివారం యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.అందులో ఉపాధ్యాయులు యోగా ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు ఎంతో ఉత్సాహంగా యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి నాగినేని రమణయ్య చిట్టిబాబు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర.



**మచిలీపట్నం జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ ప్రతి మూడవ శనివారం పరిసరాలను పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు పింగళి వెంకయ్య వైద్య కళాశాలలో శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆశాలత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ మొక్కలను పెంచుతూ పర్యావరణం ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. జీవకోటి మనుగడకు పర్యావరణం కీలకమని అన్నారు. వైద్య విద్యార్థులతో కలిసి మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆస్పటల్ డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, ఆర్ఎంఓ నిరంజన్ , యోగా గురువు ఇందిరా వైద్య కళాశాల విద్యార్థి విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య స్వర్ణాంధ్ర సాకారమే లక్ష్యంగా యోగాంధ్ర

**మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగానే సరైన మార్గం...మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**




**చేజర్ల జూన్ 21 (వార్తాప్రభ)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర" అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం దేశం గర్వించదగ్గ విషయం అని శనివారం చేజర్ల మండలంలోని పెరుమాళ్లపాడు వ్యవసాయ క్షేత్రంలో మంత్రి ఆనం తెలిపారు.యావత్ ప్రపంచమంతా మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రథసారధి నారా చంద్రబాబు నాయుడు కృషి పట్టుదలతో యువ నేత నారా లోకేష్ సంకల్పంతో ఈ కార్యక్రమం ఘనంగా జరుగుతోందన్నారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా వచ్చే ఫలితాలను వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంతో దేశమంతా మనవైపు గమనిస్తోందన్నారు. యోగ అనేది శారీరకంగా మానసికంగా దృఢంగా నిలబెట్టే ప్రాచీన భారతీయ సంపద అని దీనిని ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించి యువతలో ఆరోగ్యవంతమైన జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. జీవితంలో ఒత్తిడిని జయించాలంటే యోగా సరైన మార్గం అని మంత్రి ఆనం తెలిపారు.అనేక ఆలయాలలో నిర్వహించిన ఈ యోగా సెషన్లు ఆలయ అధికారులు భక్తులు స్థానిక యువత ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారని మంత్రి ఆనం తెలిపారు.

# తిరుమలగిరి స్వామి వారి సన్నిధిలో హనుమాన్ చాలీసా

**జగ్గయ్యపేట జూన్ 21 (వార్తప్రభ)**పవిత్ర పుణ్యక్షేత్రం, స్వయంభూ తిరుమలగిరి వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం లో గంపలగూడెం ఆంజనేయ వెంకటేశ్వర భక్త మండలికి చెందిన వనమా సుజాత వారి బృందం చే హనుమాన్ చాలీసా పారాయణం ఈ రోజు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఆలయ అసిస్టెంట్ కమీషనర్ నూతక్కి సాంబశివరావు , చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ , ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణ చార్యులు స్వామి వారి దర్శనం మరియు తీర్ద ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# ఆరోగ్యానికి తారక మంత్రం "యోగా" : ఎమ్మెల్యే రాము

● ఎన్టీఆర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు..

● గ్రౌండ్స్ లో యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. అధికార, పట్టణ ప్రముఖులు..





**గుడివాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** యోగ ఆరోగ్యానికి తారక మంత్రమని, వ్యక్తిత్వ క్రమశిక్షణకు మారుపేరని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. యావత్ ప్రపంచం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ప్రధాని మోడీ సమక్షంలో, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ రికార్డు సృష్టించేలా యోగా దినోత్సవాలు జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా జరిగాయి. స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన యోగాంధ్రలో ఎమ్మెల్యే రాము, అధికార ప్రముఖులు, విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొని ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శారీరిక ప్రశాంతతతో పాటుగా, అనేక శారీరక రుగ్మతలకు దూరం కావచ్చున్నారు. టెక్నాలజీతో యోగాలను మిళితం చేసి ప్రజలకు మరింత చెరువ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జీ.బాలసుబ్రమణ్యం, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం చిట్టిబాబు, తాసిల్దార్ కిరణ్ కుమార్, స్టేడియం జీవిత కమిటీ సభ్యులు లంకదాసరి ప్రసాదరావు, బొగ్గరపు తిరుపతయ్య, పర్వతనేని ఆనంద్, యోగ గురువు యోగ మిత్ర శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు, వివిధ వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల పెద్దలు, స్టేడియం మేనేజర్ యమ్ సత్యనారాయణ, కోచెస్, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువతరాన్ని మోసం చేసిన కూటమి ప్రభుత్వం..

● జిల్లా వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళి ● వైసిపి కార్యాలయంలో వైసిపి 'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ ● యువత పోరులో పెద్ద ఎత్తున యువతరం పాల్గొనాలి -వైసీపీ నేతలు



**గుడివాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నష్టపోయిన యువతరానికి మద్దతుగా, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 23న జరగనున్న 'యువత పోరు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా వైసిపి యువజన విభాగ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ను పార్టీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ తదితర నాయకులతో కలిసి మెరుగుమాల కాళీ శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి కాళీ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగ భృతిని విస్మరించిందని, దానిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 'ఇంటికో ఉద్యోగం లేదా నెలకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు' ఇస్తామన్న హామీ కొండెక్కిందని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ప్రతి ఏడాది జనవరి 1న నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 'యువగళం' పేరుతో రాష్ట్ర యువత అందరినీ లోకేష్ మోసం చేశారని కాళీ ధ్వజమెత్తారు. మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద 23వ తేదీన జరగనున్న యువత పోరు ధర్నాలో కృష్ణా జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కాళీ పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గం వైసీపీ యూత్ అధ్యక్షుడు గంటా సురేష్, పట్టణ అధ్యక్షుడు అడపా హర్ష, పార్టీ నాయకులు అద్దేపల్లి పురుషోత్తం, లోయ రాజేష్, సింహాద్రి రాంబాబు, రమణ కుమార్, జ్యోతుల మణికంఠ, చుండూరు శేఖర్, తాళ్లూరి ప్రశాంత్, మూడేడ్ల ఉమా, రావు గణేష్, పుల్లేటికుర్తి కృష్ణ, నీరుడు ప్రసాద్, హారిక, మద్దాల సురేఖ, పెద్ద సంఖ్యలో యువత, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - డిప్యూటీ ఎంపిడివో శ్రీనివాసరావు



**జి.కొండూరు,జూన్ 21 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక డిప్యూటీ ఎంపిడివో శ్రీనివాసరావు అన్నారు. నీరు మరియు చెట్టు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామ శివారు పులివాగు పక్కన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ (ఎస్ డబ్ల్యూ పి సి) వద్ద గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ గురించి శ్రీనివాసరావు ప్రసంగించారు.అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన కార్యదర్శి బసవలింగేశ్వర రావు,గ్రామ సచివాలయం సిబ్బంది తో కలిసి యోగ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా అత్యవసరం యోగా గురూజీ డి. వి. రమణ





**హనుమాన్ జంక్షన్, జూన్ 21 (వార్తాప్రభ) :** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని హనుమాన్ జంక్షన్ పుట్టగుంట సతీష్ కుమార్ పెట్రోల్ బంక్ ఆవరణలో తెలుగు దేశం, బి జె పి, జనసేన సంయుక్తంగా ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమం విజయవంతమైంది. ముందుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్, యోగా గురూజీ దొడ్డపనేని వెంకట రమణ యోగా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ నరహరశెట్టి రామకృష్ణ వివిధ రకాల ఆసనాలు వేసి లాభ నస్టాలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని అట్లూరి శ్రీనివాసరావు, తోట మురళీధర్ తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, వీరమాచినేని సత్యప్రసాద్, దయాల రాజేశ్వరరావు ,మూల్పూరి సాయి కళ్యాణి , గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, జింకా నాలగామరాజు, ఎదురువాడ శ్రీనివాసరావు, మొవ్వా బుజ్జి , చలసాని శ్రీనివాసరావు, యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి, అల్లంశెట్టి శ్రీనివాసరావు, మిక్కిలినేని మురళి, వేములపల్లి శ్రీనివాసరావు,తాడి రంగారావు, నూకల బాలాజీ , గుమ్మడి శేషగిరి, చెరుకూరి రాము తదితరులు యోగా వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనం.. యోగాతో సౌభాగ్యం

● రంగన్నగూడెంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హనుమాన్ జంక్షన్, జూన్ 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో ఈరోజు ఉదయం గ్రామస్థులు, విద్యార్థినీ విద్యార్థులు, రైతులు, డ్వాక్రా గ్రూపు సభ్యులతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ సి.హెచ్. తేజస్విని విద్యార్థినీ విద్యార్థులకు, గ్రామస్తులకు వివిధ యోగాసనాలు వేయించటం ద్వారా యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ యోగా సాధన వల్ల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధి సాధ్యమౌతుందని, యోగాను విద్యార్థులు చిన్నప్పటి నుంచి అలవర్చుకోవాలని ఇది మన దైనందిన జీవితంలో భాగమై వ్యసనంగా మారాలని పిలుపునిచ్చారు. ఈరోజు విశాఖపట్నంలో యోగాంధ్ర 2025లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీగారి నాయకత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి సారధ్యంలో 3 లక్షల మందితో యోగ సాధన చేయించి గిన్నిస్ బుక్లో రికార్డు సాధించటం గొప్ప విషయమని అలాగే యువ నాయకులు, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యలో వారానికి ఒకరోజు యోగా కార్యక్రమం పెడతామని చెప్పటం విద్యార్థినీ విద్యార్థులకు చాలా ఉపయోగమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీ నారాయణ, పంచాయితీ కార్యదర్శి ఎస్. పద్మ, ఇ.ఓ.ఆర్.డి. లక్ష్మయ్య, గ్రామ ప్రముఖులు కసుకుర్తి రాధాకృష్ణమూర్తి, పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జాస్మిన్, డ్వాక్రా గ్రూప్ లీడర్ పుట్టి కృష్ణకుమారి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మవరపు వెంకటరమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ సి. హెచ్. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి 16 రోజుల పండుగ సందర్భంగా విశేష పూజలు



**తిరువూరు,జూన్ 21 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం గోకుల్ నగర్ నందు రుక్మిణి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవాలయం ఈ నెల ఆరవ తేదీన ప్రతిష్టించబడి ఈరోజు 16 రోజుల పండుగను పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి పంచామృత అభిషేకాది కార్యక్రమాన్ని శ్రీ రాచబంటి వెంకటాద్రి దంపతులచే నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఈశ్వర ప్రగడ విజయకుమార్ రాజా శర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా భక్తిశ్రద్ధలతో నిండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు

# ప్రజలందరికీ నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందడమే నా లక్ష్యం : ఎంపీ బాలసౌరి

● గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జీవన్ రధ్ అడ్వాన్సుడ్ మొబైల్ బస్సును ప్రారంభించిన ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల.. ప్రజలకు అందుబాటులోకి వచ్చిన రూ.3.50కోట్ల అడ్వాన్సుడ్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం





**గుడివాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రజలందరికీ నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి అన్నారు. భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ రూ.3.50కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ డయాగ్నొస్టిక్ యూనిట్ జీవన్ రధ్ బస్సును ఎంపీ వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారితో పార్లమెంట్ పరిధిలో వందలాది మంది చనిపోతున్నట్లు నివేదికల ద్వారా గుర్తించి మూడున్నర కోట్ల నిధులతో అల్ట్రాసౌండ్, బ్లెడ్ టెస్ట్ ఇలా అత్యాధునిక వసతులతో జీవన్ రధ్ బస్సులను ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. కోట్లాది రూపాయల కేంద్ర సిఎస్సార్ నిధులతో గుడివాడతో పాటుగా పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజల మంచి కోసం తాము చేస్తున్న కృషిలో, వైద్యులు, సిబ్బంది అందరూ భాగస్వామ్యులై ఆసుపత్రిల్లో సేవా దృక్పథంతో పనిచేస్తూ వైద్య సేవలు అందించాలని ఎంపీ బాలశౌరి పిలుపునిచ్చారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గ్రామాల్లోకి వచ్చే జీవన్ రధ్ బస్సు లోని అడ్వాన్సుడ్ వైద్య సేవలను ప్రజలందరూ సమయాన్ని కేటాయించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాన్సర్ లాంటి మహమ్మారులను ముందస్తుగా గుర్తిస్తే, సులభంగా నియంత్రించ వచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మార్క్ ఫైడ్ చైర్మన్ బండి రామకృష్ణ, డిసిహెచ్ఎస్ శేషు కుమార్, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఆర్డిఓ జి.బాలసుబ్రమణ్యం, హాస్పటల్ సూపరిండెంట్ ఇందిరా దేవి, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్ దయానంద్, సభ్యులు మరిదు కరుణ, దేవేంద్రుడు, ప్రోగ్రాం ఆఫీసర్ బిందు, పీపీ యూనిట్ వైద్యులు శ్వేత, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరి జగన్మోహన్రావు, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, బిజెపి అధ్యక్షుడు ఆర్కే, వైద్య అధికారులు, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, పలువురు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మానవతా స్వచ్ఛంద సంస్థ గుడివాడ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారత్సోవం..







**గుడివాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** శనివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం గుడివాడలోని ఐఎంఏ హాల్ నందు అంతర్జాతీయ యోగా దే సందర్భముగా యోగా టీచర్ల లీలావతి మరియు రాజకుమారి లు ధ్యానము ప్రత్యేకంగా నిర్వహించారు. తరువాత వారికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారికి సన్మానము చేశారు. మానవతా స్వచ్ఛందసేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు 2025 -26వ సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని దండమూడి సీతారామస్వామి అధ్యక్షుడిగా, చైర్మన్గా పెద్దమని వేణుగోపాలరావు, సెక్రటరీగా నందమూరి పద్మజ, కోశాధికారిగా బి రాధాకృష్ణ, వైస్ ప్రెసిడెంట్గా ఘంటసాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా చలువాది వెంకట మోహనరావు, ఈసీ మెంబర్స్గా కూచిపూడి వాసుదేవరావు, పి వీర లక్ష్మయ్య గంటా చంద్రశేఖర రావు సామి రామ మోహన్ రావుల చేత ప్రమాణం చేయించినారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇనిషియేటివ్ తీసుకుని 350 మంది సభ్యులను చేర్చడానికి కూడా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి ప్రసంగిస్తూ ఇంకా కృషి చేయాలని మెంబర్షిప్ పెంచాలని నొక్కి చెప్పారు. ఇదే సందర్భంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీకన్వీనర్ పొట్లూరు శేషగిరిరావు మాట్లాడుతూ సంస్థ కోసం అందరూకృషి చేయాలని కోరారు. జిల్లా సెక్రెటరీ సీతాల ప్రసాద్ ట్రెజరర్ జన్య వాళ్ళ సత్యనారాయణ లు ప్రసంగించారు. అలాగే సంస్థ చైర్మన్ వేణుగోపాలరావు సంస్థ గురించి వివరించారు. నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ సీతారామస్వామి గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి రాజేంద్రప్రసాద్ సుగుణ కుమారి గార్ల వితరణతో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం కాలు విరిగిన వ్యక్తికి నాగరాజుకు అతిథుల చేతుల మీదుగా సహాయం చేశారు. అలాగే టెన్త్ పరీక్షలలో చామర్తి శారదా వీణకు ఐదు 85 మార్కులు వచ్చినందుకు ప్రోత్సాహముగా వారి తల్లిదండ్రులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

## యోగా తో మానసిక ఒత్తిడి ని తగ్గించుకోవచ్చు - మాజీ ఎంపిపి జొన్నలగడ్డ

-చంద్రాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**మైలవరం,జూన్ 21 (వార్తాప్రభ) :** యోగా తో మానసిక ఒత్తిడి ని తగ్గించుకోవచ్చు అని మాజీ ఎంపిపి జొన్నలగడ్డ గంగాధర రావు అన్నారు.మండలంలోని చంద్రాల గ్రామ పంచాయతీ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జొన్నలగడ్డ గంగాధర రావు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శరీరం లోని ఎన్నో విధాలైన రోగాలు నయం చేసుకోవచ్చు అని తెలిపారు.మానసిక ఉల్లాసంతో పాడు శరీర సమతుల్యత కలిగి ఆయురారోగ్యాలతో జీవించ దానికి ఉన్న ఏకైక మార్గం యోగా అని తెలిపారు. అన్ని వయసుల వారు ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుకోవచ్చని వెల్లడించారు.అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నీరు-మీరు కార్యక్రమ ప్రయోజనాలను తెలుపుతూ గ్రామసభ,ర్యాలీ, మానవహారం నిర్వహించి అధికార యంత్రాంగం, గ్రామస్తులచేత ప్రతిజ్ఞ చేయించారు.నీరు-మీరు కార్యక్రమంలో గ్రామస్తులకు మొక్కల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద రావు, వార్డు మెంబర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు సిబ్బంది, క్లాప్ మిత్రలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర - 2025 లో ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ భాగస్వామ్యం



**హనుమాన్ జంక్షన్, జూన్ 21 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "యోగాంధ్ర - 2025" కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీకి గర్వకారణంగా ఉంది. ఈ సందర్భంగా, సంస్థ కార్యదర్శి ఎం. మాధవి లత మాట్లాడుతూ "యోగ సాధన వల్ల మా సొసైటీకి చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు, యువత మరియు పెద్దల్లో శారీరక రీతిలో స్పాస్టిసిటీ తగ్గి, కండరాల మద్దతు పెరుగుతుంది. ఫ్లెక్సిబిలిటీ మెరుగవుతుంది. మానసిక వికలాంగత ఉన్న చిన్నారుల్లో IQ స్థాయిలు, ఏకాగ్రత నైపుణ్యాలు మెరుగవడానికి యోగా ప్రధానంగా తోడ్పడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పనవీడు సచివాలయం సిబ్బంది, ఎం.వెంకటస్వామి మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు పెద్దలతో కలిసి యోగా ఆసనాలు చేసి, ఆరోగ్యానికి ఏవిధంగా యోగా తోడ్పడుతుందో ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ ఆశాజ్యోతి సొసైటీ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండలంలో టిడిపి సంస్థాగత గ్రామ కమిటీ ల ఖరారు....



**కృత్తివెన్ను,జూన్ 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు,శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సారధ్యంలో జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం నాడు కృత్తివెన్ను మండల పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీలను ఖరారు చేశారు. పెడన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు,ముఖ్య అతిథులు మాజీ ఏ ఎం సి చైర్మన్,జిల్లా రైతు అధ్యక్షులు గోపు.సత్యనారాయణ ,మండల పరిశీలకులు రాష్ట్ర బి సి కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి శివ రామ ప్రసాద్ ,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు,పెడన మండల పరిశీలకులు మాచవరపు ఆదినారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు ఏ ఎం సి చైర్మన్ ఒడుగు తులసి రావు , బి సి చైర్మన్ నెక్కంటి భాస్కర రావు ,కూనసాని చిన్నా,చేకూరి వెంకట రావు,నడకుదుటి ఆంజనేయులు,యాదం రెడ్డి కొండ, నాగిడి చిన్న కేశవ మరియు జిల్లా,మండల నాయకుల సమక్షంలో మండలం లోని గ్రామాలలో నియామక చేపట్టి యున్న పార్టీ అధ్యక్షులను ప్రకటించి,వారి బాధ్యతను పార్టీ విధి విధానాలను పార్టీ పరిశీలకులు వారు వివరించి,అనుబంధ కమిటీల నియామకం చేసి వివరాలు అందించాలని తెలియచేసి,నియామక పత్రాలు అంద చేసారు.

# "ఆదిత్య"లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

● విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు యోగ మార్గమే రాజమార్గం: యోగాచార్యులు చిట్టూరి



**కాకినాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలంటే యోగ మార్గమే వారికి రాజమార్గమని ఆంధ్రప్రదేశ్ యోగ విద్య పీఠం రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్యులు చిట్టూరి చిట్టిబాబు పేర్కొన్నారు. శ్రీనగర్ ఆదిత్య జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో ఆదిత్య బాలుర,బాలికల వసతి గృహ విద్యార్థులచే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. ఈ వేడుకలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ యోగ విద్యాపీఠం రాష్ట్ర అధ్యక్షులు యోగాచార్యులు చిట్టూరి చిట్టిబాబు,యోగ గురువులు కల్పన, ఐ.శ్రీనివాస్,ఎమ్. అర్జునరావుల బృందం కళాశాల విద్యార్థులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిచే యోగ ప్రోటోకాల్ ను అభ్యాసం చేయించారు. యోగాసనాలు, ప్రాణాయామం,ధ్యానం, వాటి ప్రయోజనాలను వివరించారు.అనంతరం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ రెడ్డి ,సురేష్ బాబు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణాయుతమైన జీవనానికి యోగాభ్యాసం బలాన్ని చేకూరుస్తుందని, ప్రతిరోజు యోగాభ్యాసానికి సమయాన్ని తప్పక కేటాయించాలని విద్యార్థులకు సూచించారు.ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ రెడ్డి, సురేష్ బాబులను, పాల్గొన్న అధ్యాపక సిబ్బందిని, విద్యార్థులను సిబ్బందిని, విద్యార్థులను ఆదిత్య విద్య సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రెటరీ శ్రీఎన్.కె.దీపక్ రెడ్డి అభినందించారు.ఈ దినోత్సవ వేడుకలలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వారసత్వంగా వచ్చిన యోగాను భావితరాలకు అందిద్దాం

●11వ అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాలలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ,జూన్ 21 (వార్తాప్రభ) :** యోగా మన సంస్కృతి, మన సంపద. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిదామని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ వేదికగా జరిగిన 11వ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఆర్డిఓ బాలకృష్ణ మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి , ఎమ్మార్వో ఎన్ సురేష్, ఎంపీడీవో, విద్యార్థిని విద్యార్థులు, ప్రజానీకం మరియు అధికారులతో కలసి యోగాంధ్ర కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి జీవితంలో యోగాను జీవన విధానంగా మలచుకోవాలి.11వ అంతర్జాతీయ యోగా డే దీనికి నాంది పలకలనీ కోరారు.విశాఖ ఆర్కే బీచ్ వేదికగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంలో పాల్గొని సరికొత్త రికార్డు సృష్టించనున్నారనీ సౌమ్య అన్నారు. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం.వారసత్వంగా వచ్చిన యోగాను మనమంతా ఆచరించటంతో పాటు భవిష్యత్ తరాలకూ అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రామకృష్ణ,కాసర్ల లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డీలు సాంబశివరావు మనబోతుల శ్రీరామ్ మరియు వార్డు కౌన్సిలర్లు ఇన్చార్జిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 11వ యోగా దినోత్సవ వేడుకలు





**అవనిగడ్డ,జూన్ 21 (వార్తాప్రభ) :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అవనిగడ్డ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం యోగా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తదితరులు యోగా చేసి కార్యక్రమం విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేశారు.స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సహా పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏఎన్నార్ కళాశాలలో యోగా దినోత్సవం వేడుకలు





**గుడివాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో శనివారం అంతర్జాతీ య యోగ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ అంతర్జాతీయ యోగ దినోత్సవ గొప్పతనాన్ని మరియు యోగ సాధనను గురించి తెలియజేసారు. తదనంతరం కళాశాల యోగా మరియు వ్యాయామ అధ్యాపకుడు వీర్ల గోపి కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు అందరు కలసి సూర్యనమస్కారాలు, యోగాసనాలు మరియు ప్రాణాయామము చేయించారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ & కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ లు పాల్గొని కళాశాల విద్యార్థి మరియు జాతీయ యోగా క్రీడాకారిణి అయిన కుమారి కాకు చందుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ యువత పోరు పోస్టరు ఆవిష్కరణ



**కాకినాడ,జూన్ 21 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం 23న జరగనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు రాగిరెడ్డి అరుణ్ కుమార్, పార్టీ రాష్ట్రజనరల్ సెక్రెటరీ తోట శ్రీరాంజీ , పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.జి.కె. కిషోర్ పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ యువత పోరు పోస్టరు ఆవిష్కరణ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగ భృతిని విస్మరించిందని, దానిని తక్షణమే విడుదల చేయాలని డిమాండు చేశారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఇంటికో ఉద్యోగం లేదా నెలకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామన్న హామీ కొండెక్కిందని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ప్రతి ఏడాది జనవరి 1న నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.యువగళం పేరుతో రాష్ట్ర యువత అందరినీ లోకేష్ మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ఉలవల భూషణం, దాసం వెంకటేష్ , కరణం భాను,వీరం రెడ్డి నాని, సకురు గుర్రాజు,రోకళ్ళ సత్యనారాయణ, తిరుమల శెట్టి లక్ష్మీకాంత్,సిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ జంక్షన్ చేరుకున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని దివ్య రథోత్సవానికి స్వాగతం



**హనుమాన్ జంక్షన్,జూన్ 21 (వార్తాప్రభ) :** భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి హనుమాన్ జంక్షన్ గ్రామానికి సత్యసాయిబాబా వారి వందవ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతి కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర అన్ని జిల్లాల్లో తిరుగుతూ కృష్ణా జిల్లా లో మూడు రోజుల నుంచి పర్యటిస్తూ శనివారం హనుమాన్ జంక్షన్ చేరుకుంది. కృష్ణాజిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర రావు ప్రగతి విద్యా సంస్థల అధినేత సమకాపూర్ణ చంద్ర రావు వారి విద్యాసంస్థల్లో విద్యార్థినిలు కోలాటం చెక్కభజన కర్ర సాము మొదలైన సాంస్కృతి కార్యక్రమములతో అలరించి హనుమాన్ జంక్షన్ లో పర్యటించారు .హనుమాన్ జంక్షన్ సమితి కన్వీనర్ బెక్కం వెంకటేశ్వరరావు, కోసూరు సుకుమార్ , చలమలశెట్టి వెంకటేశ్వరరావు ఫణికుమార్, రాజశేఖర్ మరియు స్త్రీ సేవాదళ్ గొర్రెల భవాని , మాధవి ,శ్రీలక్ష్మి, సుజాత సత్యవాణి , మామిడి రాము తదితరులు పాల్గొన్నారు . దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామ సీత ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ రథయాత్ర అనంతరం కోడూరుపాడు పెదవుటపల్లి, గన్నవరం వైపు రథం వెళ్ళింది.

# కోర్టు ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..



**విజయవాడ, జూన్ 21 (వార్తాప్రభ) :** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకను ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు ది బెజవాడ బార్ అసోసియేషన్ వారు కలసి బెజవాడ కోర్టు ప్రాంగణంలో పోర్టుపోలియో జడ్జి గౌరవ రవినాథ్ తిలారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా జడ్జి శ్రీ గుట్టల గోపి , రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఎ సత్యానంద్, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు అమరావతి యోగా గౌరవ అధ్యక్షులు శ్రీ చలసాని అజయ్ కుమార్ మరియు సీనియర్ న్యాయవాది మరియు బిజెపి నాయకులు వి శ్రీనివాసరాజు లతో పాటు జిల్లాలోని అందరు జడ్జిలు మరియు బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా , ప్రధాన కార్యదర్శి కె వి రంగారావు మరియు గవర్నింగ్ బాడీ మరియు సీనియర్ న్యాయవాది వేములపల్లి హాజరతయ్య గుప్తా మరియు అనేక మంది న్యాయవాదులు పాల్గొని యోగా గురువు డి దుర్గారావు సూచనలతో శిక్షణలో యోగాసనలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గోపి మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యమే కాదు మానసికవికా సానికి కూడా తోడ్పడుతుందని ఇది పోర్టుపోలియో జడ్జి ఆదేశాలమేరకు కృష్ణాజిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ బెజవాడ బార్ అసోసియేషన్ వారితో కలసి ఈ రోజు ఈ అంతర్జాతీయ యోగా జరపడం ఈ విధంగా అందరు జడ్జిలు ఒకటేచోట కలవడం అత్యంత సంతోషదాయక మని, ఉదయం నుండి న్యాయమూర్తుల వర్క్ షాపులో విరమము లేకుండా పాల్గొని కూడా యోగా లో హాజరైన సహా జడ్జిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా మాట్లాడుతూ యోగా అనేది ఆధ్యాత్మిక శిక్షణ అని పూర్వకాలంలో ఋషులు యజ్ఞం ముందు యోగా చేసి మానసిక శారీరక ఏకాగ్రతను పొంది యజ్ఞం చేసేవారు అటువంటి యోగాను అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా సామాన్యుడి ముంగిటకు అందుబాటులోకి తీసుకొచ్చిన మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యుడిషియల్ ఆఫీసర్లు వారి కోర్టు సిబ్బంది, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హాజరై యోగాసనాలు వేసి అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి యోగా అసోసియేషన్ ఎరోబ్రిక్ వారి టీం తో ఆపరేషన్ సింధూర్ గీతాన్ని ప్రదర్శించి న్యాయమూర్తుల ప్రశంసలను పొందారు.

# ఏడాది పాలన సంతృప్తినిచ్చింది- ఎమ్మెల్యే పంతం నానాజీ

● రక్తదానం చేసిన పంతం అభిమానులు





**కాకినాడ రూరల్,జూన్ 21 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యేగా ఏడాది పాలన సంతృప్తినిచ్చిందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులుగా ఎన్నికై సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ జి కన్వెన్షన్ లో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ మెగా రక్తదాన శిబిరానికి అతిధులుగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,రూరల్ టీడీపీ కో కో –ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు, వి వై దాసు,పెంకె శ్రీనివాస్ బాబా,నురుకుర్తి వెంకటేశ్వర రావు, మామిడాల వెంకటేశ్ , మేకా లక్ష్మణ్ బోళ్ల కృష్ణ మోహన్, భాజపా నాయకులు చిలుకూరి రాంకుమార్,రంబాల వెంకటేశ్వ రావు,పితాని లీల తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.కూటమి శ్రేణులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసారు.అనంతరం పాత్రికేయులతో ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ సంవత్సర కాలం అభివృద్ధి ఐదు నిముషాల్లో చెప్పలేని సందర్భం అని. ఈ సంవత్సర కాల పాలనలో కాకినాడ రూరల్ లో కూటమి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టి ఎంతో అభివృద్ధి చేరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డి సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్టాన్ని గాడిలో పెడుతునారన్నారు. ప్రభుత్వ అధికారుల పూర్తి సహాయ సహకారాలతో రూరల్ నియోజకవర్గంలో పనులు శరవేగంగా జరుగుతునాయన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో రూరల్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృధి పధంలో నడిపిస్తానని పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ను గజ మాలతో సత్కరించారు. కూటమి పెద్దలు,నాయకులు, శ్రేణులు,వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలువురు కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఆగిరిపల్లి, జూన్ 21 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలో చొప్పరమెట్ల పంచాయతీలో శనివారం మాజీ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఉదయం సుడిగాలి పర్యటన నిర్వహించారు. చొప్పరమెట్ల గ్రామానికి చెందిన పామర్తి తిరుపతిరావు కుమారుడు పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మెరుగైన చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కార్యకర్తకు నేనున్నానని, విషయం తెలుసుకుని వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన ఆరేపల్లి రంగారావు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం విజయవాడలో చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రంగారావు కుటుంబాన్ని కూడా పరామర్శించి వారికి మనోధైర్యాన్ని తెలియజేశారు. చిన్న చొప్పరమెట్ల గ్రామంలో వైస్ ఎంపిపి గడ్డం సాంబశివరావు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటూ వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి మనోధైర్యాన్ని నింపి భరోసా ఇచ్చారు. సుడిగాలి పర్యటనలో ఆదే గ్రామానికి చెందిన పల్లగాని గోపాలరావు కుమారుడు వీరబాబు అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెజవాడ రాంబాబు,ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, నూజివీడు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ వాకా సకేశ్వరరావు, సర్పంచులు రాఘవరపు సురేష్ ,మోగదాటి పురుషోత్తం, టీ.పావన జ్యోతి సుజనా కుమారి, ఉపాధ్యక్షుడు రవి శేఖర్,కంబాల ప్రదీప్ ,చొప్పరమెట్ల గ్రామ నాయకులు కోనకళ్ళ రాము,కారుకొండ బాబు, ఆరేపల్లి కిషోర్, కే. శ్రీను, గెడ్డం రంగారావు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీసిటీలో వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**తిరుపతి,జూన్ 21 (వార్తాప్రభ) :** శ్రీసిటీలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వేడుకగా, ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు స్థానిక విజిటర్స్ సెంటర్ ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో సుమారు 270 మంది పాల్గొన్నారు. భారతదేశంలో ప్రారంభమైన పురాతన అభ్యాసన యోగాను ప్రోత్సహిస్తూ ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా రమేష్ కుమార్ పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా' థీమ్‌గా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యోగా గురువు, ఏపీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కోదండం ప్రత్యేక అతిథిగా విచ్చేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూర్య నమస్కారాలు, వివిధ శ్వాస వ్యాయామాల పట్ల శిక్షణ ఇవ్వడంతో పాటు యోగా వలన కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. యోగా దినాన్ని పురస్కరించుకుని శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి తన సందేశంలో, యోగా ప్రాచీన భారతావని మానవాళికి అందించిన అమూల్య బహుమతి అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందవచ్చున్నారు. దైనందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకొని, తద్వారా మంచి ఆరోగ్యం, చక్కని మానవ సంబంధాలు, మంచి ఆలోచనలను పొందాలని సూచించారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. యోగా గురువు ప్రదర్శించే యోగాసనాల ప్రాముఖ్యత మరియు ప్రయోజనాలను అవినాష్ కన్న వివరించారు. ఇంకా వివిధ పరిశ్రమలలో యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. హావెల్స్ లాయిడ్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ గిరీష్ చందర్, పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో పాటు అన్ని విభాగాల ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల పెరుగుతున్న అవగాహన మరియు నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

**ఆయుర్వేద వైద్య శిబిరం :** యోగా వేడుకల అనంతరం విజిటర్స్ సెంటర్ ఆవరణలో ప్రత్యేక ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. శ్రీసిటీలోని తులసి ఆయుర్వేద ఆసుపత్రికి చెందిన డాక్టర్ శివప్రసాద్, వైద్య బృందం ఇందులో పాల్గొన్నారు. యోగాకు హాజరైన పలువురికి ఇందులో వైద్య సేవలు అందించడంతో పాటు సహజ ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులపై అవగాహన కల్పించారు.

# మూడు కుటుంబాలకు రూ.50 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం,జూన్ 21 (వార్తాప్రభ) :** ఆర్థిక పరమైన కష్టాలతో ఇబ్బందులు పడుతున్న మూడు కుటుంబాలకి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందించి ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారు. వివరాల్లోకెళ్తే రామచంద్రపురంలోని రాజబాబు నగర్ కు చెందిన అయినవిల్లి స్వర్ణ ఇటీవల తన భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. స్వర్ణ ఆర్థిక స్థితిని కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా ప్రతినెల రూ.5 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని, టిడ్ కో గృహ సముదాయంలో ఒక ఫ్లాట్ ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రి మానవత్వానికి, సహాయ గుణానికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే స్థానిక 16 వార్డు చప్పిడివారి సావరంకు చెందిన ఎర్రగంటి శ్రీదేవి కుమారున్ని వీధి కుక్కలు కరిచి తీవ్రంగా గాయపరిచాయి. ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు చెక్కు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఐదో వార్డు రాజబాబు నగర్ కు చెందిన ఇందుర్తి సురేష్ కుటుంబానికి రూ. 20 వేలు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# యోగాతో మానసిక ఒత్తిడి దూరమవుతుంది...

● *దమ్మాయిగూడలో యోగా గురువు శంకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం,* ● *పాల్గొన్న.. మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్,*





**దమ్మాయిగూడ, జూన్ 21:(వార్తా ప్రభ)**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దమ్మాయిగూడలో హఠ యోగ ఆశ్రమంలో యోగా గురువు శంకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం హఠ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో భవాని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, నాయకులు,పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. యోగా అనేది ప్రాచీన కాలం నుంచి వస్తున్న ఒక ఆధ్యాత్మిక, శారీరక సాధన అన్నారు. ఇది శరీరం, మనస్సు, శ్వాసను కలిపి మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు. టెక్నాలజీ పెరడంతో పని తగ్గిందని, తద్వారా రోగాలు పెరుగుతున్నాయన్నాయని చెప్పారు. ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రోగాలు తగ్గుతాయని తెలిపారు. పంచభూతాలు మన శరీరంలో సక్రమంగా పని చేసినప్పుడే రోగం మన దరిచేరకుండా ఉంటుందని, మానసిక ఒత్తిడి దూరమవుతుందని వెల్లడించారు. శ్వాస వ్యాయామాలు మనస్సును శాంతపరచడానికి, శరీరంలో శక్తి ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ రైట్ కమిషన్ సభ్యురాలు సరిత వెంకటేష్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరసింహులు యాదవ్,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామ రావు,జవహర నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, గారు,నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, జవహర్ నగర్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన జగ్గయ్యపేట పురపాలక సంఘం



**జగ్గయ్యపేట జూన్ 21 (వార్తప్రభ)** పురపాలక సంఘ ఆధ్వర్యంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజ్‌గోపాల్ (తాతయ్య), కెడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం , జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం ,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సీఐ , ఎంఆర్ఓ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా 4,000 మంది పైగా ప్రజలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యోగాసనాలు వేసి యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఎమ్మెల్యే శ్రీరాం రాజ్‌గోపాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి వల్ల యోగా విశ్వవ్యాప్త గుర్తింపు పొందిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఆరోగ్యం, సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా కొనసాగుతోందని,యోగా సాధనతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, రోగనిరోధక శక్తి పెరుగుతాయని,ఒత్తిడి, అలసట తగ్గి, జీవనశైలి సంబంధిత వ్యాధులు దూరమవుతాయని, అందరూ యోగా ను ప్రతిరోజూ ఆచరించాలని పిలుపునిచ్చారు."కెడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ "ప్రధానమంత్రి ప్రేరణతో యోగా ఒక గ్లోబల్ ఉద్యమంగా మారింది. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో రాష్ట్రంలో ఆరోగ్యం, సంక్షేమం ప్రోత్సహించబ డుతున్నాయి. యోగా ద్వారా రక్తప్రసరణ మెరుగుపడటం, శ్వాసకోశ సామర్థ్యం పెరగటం, మానసిక ఆరోగ్యం మెరుగవ్వటం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. ఈ తరహా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం సమాజ ఆరోగ్యానికి దోహదపడుతుంది." అని తెలియజేశారుమునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం మాట్లాడుతూ"యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది 'ప్రాణానికి ప్రాణం' (యోగ గివ్స్ లైఫ్ టూ లైఫ్) వంటిది. ఇది ఒక సమగ్ర జీవన పద్ధతి, ఒక వ్యక్తి తన శరీరంపైనే కాదు, మనసుపైన కూడా నియంత్రణ సాధించుకునే శక్తివంతమైన వ్యవస్థ. యోగా ప్రతి పాఠశాలలో బోధించబడాలని, ప్రతి పాఠశాలలో రోజుకు కనీసం ఒక గంట యోగా తరగతి ఉండాలని మేము దృఢంగా నమ్ముతున్నాను. ఈ అంశంపై మునిసిపల్ కౌన్సిల్ తరపున విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కి ఒక వినతిపత్రం సమర్పిస్తాము. పీఎం , సీఎం మార్గదర్శకత్వంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు ఆరోగ్యం మరియు సుఖశాంతి అందించేందుకు మునిసిపాలిటీ కట్టుబడి ఉంది." అని అన్నారు.ప్రజలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు పురపాలక సంఘ అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ఇబ్రహీంపట్నం, జూన్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణ పరిధిలోని 22వ వార్డులో రూ. 8.54 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. పట్టణ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు వల్లూరు జమాయి దేవకుమారి, చనమోలు నారాయణ, ఉప్పుతల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం యోగా తోనే సాధ్యం

**1 వ వార్డు మెంబర్ మహమ్మద్ అజాద్..**



**పెనుగంచిప్రోలు, జూన్ 21( వార్త ప్రభ )** యోగా ధ్యానం చేయటం వలన మన కు సంపూర్ణ ఆరోగ్యానికి మన మనసుకి ఎంతో ఉపయోగకరమని పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ ఒకటోవ వార్డు సభ్యులు మహమ్మద్ అజాద్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు ఒకటో వార్డులో నీ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క బాబు రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ బుద్దయ్య మరియు స్కూల్ పిడి మాస్టారు వేగినేటి రమణ,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్డులు పాల్గొన్నారు.

# యోగా వలన మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుంది.

**సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి....**



**పెనుగంచిప్రోలు, జూన్ 21( వార్త ప్రభ)** యోగాంధ్రలో భాగంగా ది 21వ తేది శనివారం ఉదయం 7 గం లకు పెనుగంచిప్రోలు గ్రామంలోని కేవీఆర్ జిల్లాపరిషత్ బాయ్స్ హై స్కూల్ లో యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య , సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి మాట్లాడుతూ యోగా వలన మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందనీ మరియు సామాజిక బాధ్యత, నైతిక విలువలు, సేవా పెంపొందించు కోవాలని పిలుపు నిచ్చారు. యువత భవిష్యత్తు నిర్మాణం లో కీలక పాత్ర పోషించాలని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా పేరణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి. శ్రీను , తహసీల్దార్ శాంతిలక్ష్మి , ఎం ఈ ఓ డి.రవీంద్ర , ప్రధానోపాధ్యాయు రాలు జలజా, పాఠశాల ఛైర్మెన్ సముద్రాల,రామారావు , ఏ ఓ సిద్ధారెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ కేవీ సుబ్బారావు , ఏ పీ ఓ జనార్ధన్ ,ఐ సి డి ఎస్ సూపెర్వైజర్ ఉషారాణి , ఉధ్యాయిని, ఉపాధ్యాయులు, సీఆర్ పీ లు, జొన్నలగడ్డ,చిన్న గోపాలరావు,విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది,ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, ఇతరప్రజలు,మొత్తం 700 మంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. వక్తలు యోగ యొక్క ప్రయోజనాల గురించి తెలియ చేశారు.

## ప్రతి ఒక్కరి జీవితం లో యోగ భాగస్వామ్యం కావాలి



**ఇబ్రహీంపట్నం, జూన్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది యోగ సాధనలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు పి గాంధీ కళాశాల విద్యార్థులకు యోగాసనాలు వల్ల ఉపయోగాలు వివరించారు. ఆసనాలు వెయించారు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణయ్య మాట్లాడుతూ యోగ ప్రాముఖ్యతను వివరించారు. యోగా సాధన అనేది ప్రతి ఒక్క మనిషికి అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక ఆధ్యాత్మిక సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు పాల్గన్నారు.

## ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోనే సీతారామారావు



**ఏలూరు, జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏలూరు బార్ అసోసియేషన్ కి శుక్రవారం నాడు జరిగిన ఎన్నికల్లో కొనే సీతారామారావు ప్యానల్ ఘన విజయం సాధించింది.బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ గా కొనే సీతారామారావు ను ఎన్నికల అడ్ హాక్ కమిటీ శనివారం రాత్రి అధికారికంగా ప్రకటించింది,శుక్రవారం ఏలూరు బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో అబ్బినేని విజయ్ కుమార్,కొనే సీతారామారావు ప్యానల్ పోటీపడ్డాయి,ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది,చివరకు విజయం కొనే సీతారామరావు నే వరించింది. ,కౌంటింగ్ కూడా పూర్తి పోలీస్ బందోబస్త్ మధ్య సాగింది,కొనే సీతారామారావు ప్యానల్ విజయం సాధించడం తో కొనే వర్గీయులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి, కోనే సీతారామారావు 170 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్ గా నిస్సంకర కృష్ణారావు 225 ఓట్లు అదేవిధంగా జనరల్ సెక్రటరీ నోముల రాముడు 150 ఓట్లు జాయింట్ సెక్రటరీ ఇబ్రహీం షరీఫ్ కు 90 ఓట్లు కోశాధికారి గండికోట సీతారామరాజుకు 159 ఓట్లు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జీ విజయభాస్కర్ కు 32 ఓట్లు లైబ్రరీ సెక్రటరీ కే కృష్ణ కిషోర్ కు 50 కోట్లు అంతేకాకుండా లేడీ రిప్రజెంటేటివ్ గా ఈ కనకదుర్గ భవాని కి 8 ఓట్ల మెజార్టీతో మొత్తం మీద సీతారామారావు పానెల్ విజయం సాధించింది. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం సీతారామరావు బార్ అసోసియేషన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు కోనే సీతారామారావు ప్యానల్ బృందాన్ని అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం లాయర్లకున్న ఇబ్బందులను తొలగించేందుకు వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా జిల్లా కోర్టు ప్రాంగణంలో అందరికీ టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే లాయర్లకు భోజనం సదుపాయాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. జూనియర్ లాయర్లు కు ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీరియల్ న్యాయవాదులు సలహాలు తీసుకొని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనకున్న పరిమితిలో కోర్టు ప్రాంగణంలోనూ జూనియర్ లాయర్లకు అందరికీ తగు న్యాయం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని అధ్యక్షులు కొనే సీతారామారావు తెలియజేశారు.

## జర్నలిస్ట్ ముసుకు వీరుల కేసును ఏసీపీకి అప్పగించండి

**హైకోర్టును ఆశ్రయించిన ఎస్ఎస్ రావు**


E-COURTS
High Court of Andhra Pradesh
Principal Bench of Andhra Pradesh

**విజయవాడ...జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మరియు విజయవాడ ప్రెస్ క్లబ్ అవినీతి అక్రమాలపై ప్రత్యేక విచారణ కు నందిగామ ఏసీపీను విచారణ అధికారిగా నియమించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఎస్.శ్రీనివాసరావు ఆశ్రయించారు. ఏపీయూడబ్ల్యూజే మరియు విజయవాడ ప్రెస్ క్లబ్ నాయకులు పలు అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రభుత్వాన్ని అలాగే జర్నలిస్టులను మోసగించటంపై పలు అభియోగాలతో జగ్గయ్యపేట లోని న్యాయస్థానంలో కేసు వేయగా జగ్గయ్యపేట పట్టణ పోలీసు వారిని విచారణ కొరకు ఆదేశించిన విషయం తెలిసిందే. జగ్గయ్యపేట పట్టణ పోలీస్ విచారణను కాలయాపన చేయటంపై నందిగామ పోలీస్ డివిజనల్ అధికారిచే విచారణ జరిపించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని విజ్ఞప్తి చేసిన మీదట హైకోర్టు వారు కేసును స్వీకరించి , విచారణ చేపట్టినట్లు శ్రీనివాస్ రా తెలిపారు.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు




**మల్కాజిగిరి :జూన్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, గడ్డం ప్రసాద్ అల్లుడు సందీప్ రాజ్ శనివారం మల్కాజిగిరి జయగిరి లక్ష్మి నరసింహ స్వామి నగర్ లో కొలువు తీరిన లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ బాల రాజ్ యాదవ్, కొమురయ్య, మేకల రాము, జెన్నయ్య, ప్రభాకర్, విక్కీ బాబు, శ్రీనివాస్, ఆలయ అర్చకులు రఘు కిరణ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ దినోత్సవ వేడుకకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులతో ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జూన్ 21 (వార్తప్రభ)**11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యాసంస్థల నుండి హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉత్సాహపరిచారు. యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి రోజు యోగాను జీవిత భాగంగా మార్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు మరియు నాయకులు కటికల అనిల్, నోముల రఘు,కర్ల జోజి, గుమ్మ వెంకటేష్, ఎనికే గోపి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట జూన్ 21 (వార్తప్రభ)** పట్టణ సమీప ంలోని స్టీల్ ప్లాంట్ జేఎల్ఎం క్వార్టర్స్ ప్రాంగణం లో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి 14వ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి కి ఉదయం పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు అలంకారాలను ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, సంపత్ జానకిరామ్ లు నిర్వహించారు. జే ఎల్ ఎం ఇంచార్జ్ కిరణ్ కుమార్ చండీ హెూమ పూజా కార్యక్రమాల్లో పాల్గొ ని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ పూర్వ ఉద్యోగ అధికారి సి ఎన్ ఎస్ శాస్త్రి లక్ష్మి దంపతులద్రవ్య సహాయంతో చింత శివయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి చండీ హెూమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జేఎల్ఎం పూర్వ ఉద్యోగులు వి ఆంజనేయులు తదితర ఉద్యోగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం

*- కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు*



**ఇబ్రహీంపట్నం, జూన్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా కొండపల్లి పురపాలక కమిషనర్ బి.రమ్యకీర్తన ఆధ్వర్యంలో శనివారం పవిత్ర సంగమంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతి ఆసనంతో ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ - 1 కరిమికొండ శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ - 2 చుట్టుకుదురు శ్రీనివాసరావు, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గండ్రాయి లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**జగ్గయ్యపేట జూన్ 21(వార్తప్రభ)**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర,కార్యక్రమాన్ని నిర్వహించటమైనది. కార్యక్రమంలో మొదట పిల్లలు, గ్రామస్తులు, సచివాలయ ,మరియు, వైద్య, పంచాయతీ రాజ్ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేయటమైనది. కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశ్యమైన "నీరు-మీరు "గురించి సచివాలయ శెక్రటరీ రమాదేవి వివరించారు.గ్రామ శెక్రటరీ సంధ్య మాట్లాడుతూ నీరు మనకు మరియు సమస్త జీవులకు ప్రాణాధారమణి నీటిని పొదుపు గా వాడాలని ,నీరు మనకు కావలంటే వర్షాలు పడాలని, వర్షాలు పడాలంటే చెట్లునాటాలని. కావున మనందరం.ప్రతి సంవత్సరం కనీసం ఐదు చెట్లునాటాలని పిల్లలకు వివరించారు. తదనంతరం మానవహారం చేసి, స్లోగన్స్ ఇచ్చారు. మరియు ర్యాలీ. నిర్వహించటమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ నరేష్, పాఠశాల ప్రదానోపాద్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, ముక్తేశ్వరావు ,సి.ఆర్.పి.రామ్ ప్రసాద్ సచివాలయ ఉద్యోగులు ,అంగన్వాడీ టీచర్లు ,గ్రామ పంచాయతీ ఉద్యోగులు ,వైద్య శాఖ ఉద్యోగులు ,గ్రామస్థులు పాల్గొన్నారు